విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

శనివారం 04 జనవరి 2025 8 పేజీలు

మత్స్యకారులకు అండగా ప్రభుత్వం

- జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులకు ఓఎన్‌జీసీ నష్టపరిహారం
- 148 కోట్ల 37 లక్షల 18,500 రూపాయల చెల్లింపు

విశాలాంధ్ర - కాకినాడ : మత్స్యవృత్తి చేస్తూ జీవనోపాధి కోల్పోయిన వారికి ఓఎన్జిసి ద్వారా నష్టపోయిన రైతులకు శుక్రవారం 23,450 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 63,250 రూపాయల చొప్పున మొత్తం 148 కోట్ల 37 లక్షల 18,500 రూపాయల నష్టపరిహారం చెల్లించేందుకు చర్యలు చేపట్టినట్టు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పసు సమర్ధత, మత్స్య శాఖ మంత్రి, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇన్చార్జి మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు తెలిపారు. శుక్రవారం తాళ్లరేవు మండలం కోరంగి గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాకినాడ జిల్లాలోని మత్స్యకారులు ఓఎన్జిసి పైప్ లైన్ వల్ల నష్టపోయిన వారికి నష్టపరిహారం ఓఎన్జిసి సంస్థ నుండి చెల్లించడం జరిగిందని ఆయన తెలిపారు. మత్స్యకారులను అన్ని విధాల ఆదుకునేందుకు ఈ ప్రభుత్వం ముందుంటుందని తెలిపారు. మన రాష్ట్రంలో సుమారు 950 కిలోమీటర్ల కోస్టల్ ప్రాంతం ఉందని ఆ ప్రాంతంలో అనువైనచోట్ల హార్బర్లు, జెట్టీలు, ల్యాండింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు అచ్చెన్నాయుడు తెలిపారు. వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఇచ్చే సహాయాన్ని పదివేల రూపాయల నుండి 20 వేల రూపాయలకు పెంచినట్టు తెలిపారు. ఏప్రిల్ ఒకటో తేదీన అర్హుల ఖాతాల్లోకి 20 వేల రూపాయలు జమ చేయనున్నట్టు తెలిపారు. ఈనెల 8వ తేదీన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖపట్నం రానున్నారని, ఆరోజు అనేక పరిశ్రమలకు శంకుస్థాపన చేయడంతో పాటు రైల్వే జోన్‌కు శంకుస్థాపన చేపడతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం ▶మిగతా 2లో..

ప్రజా సేవకు నిలువెత్తు నిదర్శనం పీజీకే మూర్తి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డేగా ప్రభాకర్

విశాలాంధ్ర-ఏలూరు: ప్రజా సేవకు నిలువెత్తు నిదర్శనం పీజీకే మూర్తి అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ పేర్కొన్నారు. సీపీఐ ఏలూరు పట్టణ మాజీ కార్యదర్శి,ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన పోలా గోపాలకృష్ణమూర్తి 25వ వర్ధంతి భారత కమ్యూనిస్టు పార్టీ ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో ఆర్.ఆర్. పేట స్ఫూర్తి భవన్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో పోలా గోపాలకృష్ణమూర్తి చిత్రపటానికి డేగా ప్రభాకర్, ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డేగా ప్రభాకర్ మాట్లాడుతూ .పీజికె మూర్తి నిరంతరం పార్టీ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొంటూ నిబద్ధతతో పార్టీని,కార్మిక సంఘాలను సంరక్షించుకుంటూ,స్వయంగా సైకిల్ తొక్కుకుంటూ పార్టీ కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారి యోగక్షేమాలను తెలుసుకునేవారని అన్నారు. మతోన్మాదాన్ని ప్రోత్సహిస్తున్న, బిజెపి, ఆర్ఎస్ఎస్ శక్తులు చేస్తున్న అరాచకాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం సాగుతున్న ఈ రోజుల్లో పిజికే మూర్తి మన మధ్య లేకపోవడం భారత కమ్యూనిస్టు పార్టీకి,ప్రజాస్వామిక ఉద్యమాలకు తీరని లోటని, వారు చూపిన మార్గంలో పయనిస్తూ వారు ఏ ఆశయాల కోసం నిరంతరం పనిచేశారో వాటిని సాధించడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ సైకిల్ తొక్కుకుంటూ పార్టీ సభ్యుల యోగక్షేమాలను తెలుసుకునేందుకు వారి ఇళ్లకు వెళ్లి వారి ఇబ్బందులను తెలుసుకోవడంలో పీజీకే మూర్తి ముందు ఉండేవారని తెలిపారు. .దృఢ సంకల్పంతో పోరాటాలలో ఆ తరం నాయ కులు ఎలా నిలబడ్డారో వారిని చూసి ఈ తరం వారు కూడా అలానే ▶మిగతా 2లో

జూనియర్ కళాశాలల స్థితిగతులు మార్చండి

ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలపూడి సునీల్ డిమాండ్

విశాలాంధ్ర -రాజమహేంద్రవరం రూరల్ : కూటమి ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు కావస్తున్నా ఇంతవరకు తల్లికి వందనం నిధులు విడుదల చేయలేదని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలపూడి సునీల్ ధ్వజమెత్తారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధవళేశ్వరంలో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పుణ్యమా అని ప్రభుత్వ జూనియర్ కళాశాల నిధులను దారి మళ్లించిందన్నారు. ఇప్పుడున్న కూటమి ప్రభుత్వమైనా దీనిపై దృష్టి పెట్టి వెంటనే నిధులు మంజూరు చేసి జూనియర్ కళాశాలల స్థితిగతులు మార్చాలని వారు తెలియజేశారు. పీజీ, డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు రాష్ట్రవ్యాప్తంగా 3,580 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయని వీటిని వెంటనే విడుదల చేయాలని సునీల్ డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్ విద్యార్థులు 10 లక్షల పైగా విద్యను అభ్యసిస్తుంటే ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ఫీజులు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు రాక సర్టిఫికెట్లు నిలిపివేస్తున్నారని వారన్నారు .కలెక్టర్ ఆదేశాలను కూడా లెక్క చేయని యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు .

పేదలకు ఇంటి స్థలాలివ్వాలి

సీపీఐ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు

విశాలాంధ్ర -తాడేపల్లిగూడెం: ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు సొంత గృహం లేక అద్దెలు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్న నిరు పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్ చేశారు.శుక్రవారం తాడేపల్లిగూడెం 29 వ వార్డులో పేదలకు ఇళ్ళ స్థలాలు దరఖాస్తులు పంపిణీ చేసి దరఖాస్తులు పూర్తి చేయించారు. ఈ సందర్భంగా భీమారావు మాట్లాడుతూ ఎన్నికల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి ▶మిగతా 2లో

కనుమరుగవుతున్న కోడిపందాలు

- లింగపాలెం మండలంలో తగ్గుతున్న కోడిపందాల హడావుడి
- దూర ప్రాంతాలకు తరలిపోతున్న పందెంరాయుళ్లు
- పందేల నిర్వహణకు ఆసక్తి చూపని నిర్వాహకులు

విశాలాంధ్ర-లింగపాలెం: కోడిపందాలకు ప్రసిద్ధి గాంచిన లింగపాలెం మండలం పూర్వ వైభవాన్ని కోల్పోతుందా? అన్నప్రశ్న తలెత్తుతోంది. పందెం రాయుళ్లు, పందేల నిర్వాహకులు దీనికి అవుననే సమాధానం చెబుతున్నారు. ఒకప్పుడు ఈ మండలంలో సంక్రాంతి సీజన్లోనే కాదు ఏడాదంతా పందాలు నిర్వహించే వారు. రాష్ట్రంలోని వారే కాకుండా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పందేలలో పాల్గొనేందుకు పెద్ద సంఖ్యలో తరలి వచ్చేవారు. ఇక్కడ పందెం చూడటం అంటే గొప్పగా ఉండేది. ఇప్పుడు అటువంటి పరిస్థితి ఇక్కడ కనిపించడం లేదు. సంక్రాంతి సీజన్ అంటే మండలంలో ఒకటే హడావుడి ఉండేది. గత మూడేళ్లుగా చూస్తే ఇటువంటి హడావుడి తగ్గిపోతూవస్తున్నది. ఈ ప్రాంతంలోని పందెం రాయుళ్లు ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నారు. సంక్రాంతిలో జరిగే పందాల కోసం వందలాది మంది పందెగాళ్ళు ఇతర ప్రాంతాల వారితో ఒప్పందాలు కుదుర్చుకొని ఆ ప్రాంతాలకు మకాం మార్చేస్తున్నారు. పుంజులు పెంపకం, పందేల నిర్వహణకు అధికంగా పెట్టుబడి పెట్టాల్సి ఉంది. వీటికి తగ్గట్టుగా పందెం నిర్వహిస్తేనే నిర్వాహకులకు లాభదాయకంగా ఉంటుంది. దూర ప్రాంతాలలో రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు ఒక్కొక్క పందెం వేస్తుంటే లింగపాలెం మండలంలో రూ.2 లక్షలు మించి పందెం వెయ్యలేక పోతు న్నారు. ఇది చాలకపోవటంతో దూర ప్రాంతాలకు వెళ్ళిపోతున్నారు. ఈ ప్రాంతంలోని పందెగాళ్లు తాడేపల్లిగూడెం, భీమవరం,తేతలి ఉండి,కాకినాడ యానం తదితర ప్రాంతాలలోని నిర్వాహకులతో ఒప్పందాలు కుదుర్చుకొని అక్కడకు చేరుకుంటున్నారు.

పుంజుల పెంపకానికి భారీగా ఖర్చు

పుంజులను పెంచటానికి ▶మిగతా 2లో

పాఠశాల యాజమాన్య కమిటీలు బాధ్యతగా ఉండాలి

విశాలాంధ్ర-లింగపాలెం: పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములై ఉండాలని మండల విద్యాశాఖ అధికారులు కంఠ రామారావు, జే. రవీంద్ర తెలిపారు. సింగగూడెం హైస్కూలులో మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులకు ఒకరోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం పాఠశాల యాజమాన్య కమిటీలు నిర్వర్తించాల్సిన విధులు,బాధ్యతలును వివరించారు. మధ్యాహ్న భోజనం పథకం అమలులో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. టాయిలెట్స్ పరిశుభ్రత పై నిత్యం పరిశీలన చేయాలని కోరారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేకశ్రద్ధ చూపాలని, పాఠశాలల పరిసరాల పరిశుభ్రత, పాఠశాల అభివృద్ధి ప్రణాళిక, పాఠశాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం, ప్రభుత్వ పరంగా విద్యార్థులకు అందవలసిన విద్యా కానుక, విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం 6 నుంచి 14 సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలందరూ బడిలోనే ఉండేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు సొంగా నాగేశ్వరరావు,తోట సతీష్, కే.వి.వి. సత్యనారాయణ, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్లు వై.రాంబాబు, టి.వెంకన్న శిక్షణ ఇచ్చారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్లు, సీఆర్పీలు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అని టీడీపీ మండల అధ్యక్షులు పారేపల్లి నరేష్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ నిధులతో 12 లక్షల రూపాయల విలువగల సిసి రహదారి పనులను శుక్రవారం కూటమి పార్టీల నాయకులు పరిశీలించి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో ప్రజల సౌకర్యం కోసం సిసి రహదారులు నిర్మిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవి, పట్టణ అధ్యక్షుడు జేష్ట రామకృష్ణారావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు చింతల వెంకటరమణ, పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు మాదేపల్లి శ్రీనివాస్, మండల మహిళా అధ్యక్షురాలు దొడ్డపనేని దుర్గాదేవి, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర-టి నరసాపురం : భూ సమస్యలు పరిష్కరించడానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ టిఎస్ సాయిబాబా తెలిపారు. తెడ్లం గ్రామంలో రెవెన్యూ సదస్సు శుక్రవారం నిర్వహించి రైతుల సమస్యలపై వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రెవెన్యూ సదస్సు ద్వారా పట్టాదారు పాస్ పుస్తకంలో పేర్ల తప్పులు, ఆధార్ లింక్ అవ్వనివి, పట్టా ఇచ్చి భూమి చూపించక పోవడం, మ్యుటేషన్, అడంగల్ కరెక్షన్లు వంటి సమస్యలు పరిష్కారం కోరుతూ పలువురు దరఖాస్తు చేసుకున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో ఎం అంజనేయులు, కూటమి నాయకులు బండి శ్రీనివాస రావు, కేతిరెడ్డి వీరారెడ్డి, యలమర్తి భాను ప్రసాద్, ఎం ఆర్ డి ప్రసాద్, దిండినాల బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

కలుపు మందు త్రాగి యువకుడి మృతి

విశాలాంధ్ర-టి నరసాపురం: కడుపు నొప్పి తాళలేక కలుపు మందు త్రాగి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏపిగుంట పంచాయతీలోని శ్రీ రామవరం గ్రామానికి చెందిన గనిశెట్టి మణి కంఠస్వామి(21) జంగారెడ్డిగూడెం శంకరీ కళాశాలలో డిగ్రీ చదువుతున్నాడు.తరచూ కడుపు నొప్పితో బాధపడుతూ వుండే వాడు. ఈ నేపధ్యంలో డిశంబరు 31వ తేదీ కడుపు నొప్పి తాళలేక కలుపుమందు త్రాగి వాంతులు చేసుకోవడంతో కుటుంబ సభ్యులు గమనించి జంగారెడ్డిగూడెం సాయి స్ఫూర్తి హాస్పిటల్‌కు తీసుకు వెళ్ళారు.

పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం ఈ నెల 1వ తేదీన రాజమండ్రి డెల్టా హాస్పిటల్ కు తరలించారు. చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు.మృతుని తండ్రి గనిశెట్టి రాజేష్ ఫిర్యాదుతో హెడ్ కానిస్టేబుల్ ఎం. రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పీజీకే మూర్తి (1వ పేజీ తరువాయి)

నిలబడాలని పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అనారోగ్యంతో మంచం మీద ఉన్నప్పటికీ ఆయనను పలకరించడానికి వెళ్లిన వారితో పార్టీ విషయాలను ఎక్కువగా చర్చించిన గొప్ప నేత పిజికే మూర్తి అని కొనియాడారు. ఆయన పార్టీ పట్ల చూపిన నిబద్ధతను,జీవించిన నిడారంబరడతను మనం పుణికి పుచ్చుకొని భవిష్యత్తులో ఉద్యమాలను చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు జిల్లా కార్యవర్గ సభ్యులు కొండేటి బేబి,జిల్లా కౌన్సిల్ సభ్యులు బల్ల కనకదుర్గారావు, ప్రజానాట్యమండలి నాయకులు తమ్మ విశ్వేశ్వరరావు, ఏరియా కౌన్సిల్ సభ్యురాలు కొల్లూరి సుధారాణి, ఉప్పులూరి లక్ష్మి,భవాని, గొర్లి స్వాతి,యర్రా వెంకటేశ్వరరావు,మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు వరక శ్యామల తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం (1వ పేజీ తరువాయి)

పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్, పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు, అమలాపురం నియోజకవర్గ శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు, కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు, మండపేట శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్, శాసనమండలి మాజీ ఉపాధ్యక్షులు రెడ్డి సుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, మత్స్యశాఖ కమిషనర్ టి.డోలా శంకర్, కూటమి ప్రభుత్వ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కోడిపందేలు (1వ పేజీ తరువాయి)

భారీగా ఖర్చు పెడుతుంటారు. పందెం వేసే పుంజుకు రెండేళ్ల వయసు ఉండాలి. పుంజుకు పెట్టే ఆహారం, ఆరోగ్యం శిక్షణ లాంటి వాటికి ఒక పుంజుకు వేలాది రూపాయలు ఖర్చు పెడుతుంటారు. పుంజులను పెంచే పెంపకపు దారులు ఒక్కొక్కరు 150 నుంచి 200 పుంజులు పెంచుతారు. లింగపాలెం, చింతలపూడి మండలాల్లోనే దాదాపు పదివేల పుంజులను సంక్రాంతి సీజన్ కల్లా తయారు చేస్తుంటారు. పుంజులను పెంచడం సామాన్య మైనది కాదు. దీనికి ఎంతో శ్రమించాలి. పుంజులు వ్యాధులు బారిన పడకుండా అత్యంత అప్రమత్తంగా ఉండాలి. ఇలా పెరిగిన పుంజు సంక్రాంతి సీజన్లో రూ. 20వేల నుంచి రూ.3 లక్షల వరకు ధర పలుకుతుంది. అధిక ధర చెల్లించి కొనుగోలు చేసిన పుంజు, లేదంటే పెంచిన వారికి నష్టం రాకుండా ఉండేందుకు అధిక మొత్తంలో పందాలు కాస్తుంటారు. దీనికోసం భారీగా బెట్టింగులు కాసే ప్రాంతాలలో వీటిని పోటీకి దింపుతున్నారు. దీంతో ఈ ప్రాంతంలో పందాలపై ఆసక్తి తగ్గి దూర ప్రాంతాల వైపు మొగ్గు చూపుతున్నారు.

వినోదంగా వేసే పందెం జూదంగా మారింది

ఒకప్పుడు ఈ ప్రాంతంలో పందెం వినోదంగా ఉండేది. సామాన్యులు సైతం వీటిని తిలకించే వారు. ఇప్పుడు కోడి పందెం పూర్తిగా జూదంగా మారింది. జూదంలో డబ్బు సంపాదించడానికి రకరకాల ఎత్తుగడలు, వ్యూహాలు వేస్తున్నారు. డబ్బే ప్రధానంగా కోడిపందెం జరుగుతుంది. కోడిపందాలకు ప్రసిద్ధిగాంచిన లింగపాలెం మండలంలో చిన్నపాటి పందేలకు మాత్రమే పరిమితం అయ్యింది. ఒక హోదా కలిగిన వారంతా చిన్న పందాలకు రావడానికి సుముఖత చూపడంలేదు.

నిర్వహణకు అధిక ఖర్చు

పందేలు నిర్వహించే నిర్వాహకులకు భారీగా ఖర్చు అవుతుంది. రెండు వర్గాల వారు ఒప్పందం ప్రకారం ఈ పందాలు నిర్వహిస్తుంటారు. తమ ప్రాంతానికి వచ్చి పందేలు వేసే వారికి ఇక్కడ నిర్వాహకులు కొంత సొమ్ము చెల్లించాలి. గతంలో ఇటువంటి పద్ధతి ఉండేది కాదు.ఎక్కడ పందెం వేస్తే అక్కడి వారికే లాభనష్టాలుఉండేవి. పందాలు వేసే నిర్వాహకులు మామూళ్లు చెల్లించవలసిందే.

హిజ్రాల హడావుడితో ఆటంకం

కొందరు హిజ్రాల హడావుడి వల్ల పందాలు నిర్వహించటానికి ఆటంకంగా ఉందని పలువురు నిర్వాహకులు అంటున్నారు. ఇటువంటి వారి హడావుడి వల్ల సకాలంలో పందెం వెయ్యలేకపోతున్నామని దీంతో నష్టాలు వస్తున్నాయని, పందాలకు వచ్చేవారు విసుగు చెందుతున్నారని అంటున్నారు. భారీగా జరిగే పందాలలో నిర్వాహకులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటారు. లింగపాలెం మండలంలో ఆనాటి వైభవం కనుమరుగవుతుందని ప్రతి ఒక్కరి నోటనుంచి వినిపిస్తున్న మాట.

స్థలాలివ్వాలి (1వ పేజీ తరువాయి)

చంద్రబాబు నాయుడు ఇళ్ళు లేని పేదలకు పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు,గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇంటి స్థలాలు కేటాయిస్తామన్న వాగ్దానం అమలు చేయాలని కోరారు.గత ప్రభుత్వం ఇచ్చిన జగనన్న నివేశన స్థలాల లబ్ధిదారులకు పట్టణాల్లో సెంటుకు బదులుగా 2 సెంట్లు,గ్రామాల్లో సెంటు స్వరకు బదులు 3 సెంట్లు ఇస్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ నెరవేర్చాలని కోరారు.గృహ నిర్మాణానికి రూ. 5లక్షలు మంజూరు చేయాలన్నారు.సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.సీతారాం ప్రసాద్,సికిలే పుష్పకుమారి, తాడేపల్లిగూడెం సీపీఐ పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు,సీపీఐ నాయకులు తూము సత్యనారాయణ,వడ్డాది మేరీ,నిమ్మకాయలు విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీప్రసాద్

విశాలాంధ్ర-పెదపాడు: త్వరలో జరగనున్న టెన్త్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా విద్యార్థులు ఇప్పటినుంచే ప్రణాళిక బద్ధంగా విద్యను అభ్యసించాలని జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ అన్నారు. స్థానిక పెదపాడు జెడ్పి హైస్కూల్లో శుక్రవారం పదవ తరగతి విద్యార్థులకు

'విజయకేతనం' స్టడీ మెటీరియల్‌ను జెడ్పి చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పద్మశ్రీ ప్రసాద్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పరీక్షల ప్రారంభానికి గడువు ఎక్కువగానే ఉన్నందున విద్యార్థులు కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మెరుగైన విద్యను అందించడంలో విద్యార్థులకు ఉపాధ్యాయులు మరింత ఉత్తమ బోధన జరపాలన్నారు. విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 10 పరీక్షలకు హాజరు కానున్న విద్యార్థులకు ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంఈఓలు సబ్బితి నరసింహమూర్తి, దేవినేని రమణ, మాజీ కార్పొరేటర్ కలపకొల్లు సాంబ, ఎస్ఎంసి సభ్యులు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

డ్వాక్రా వలంటీర్లకు పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర - నిడమర్రు: వయోజన విద్య ఉల్లాస్ అక్షరాస్యత ద్వారా శిక్షణ పొందిన డ్వాక్రా వాలంటీర్స్, నిరక్షరాసులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఏలూరు జిల్లా వయోజనవిద్యా నోడల్ అధికారి కె.వి.వి సత్యనారాయణ అన్నారు. నిడమర్రు మండల డ్వాక్రా భవనంలో శుక్రవారం వయోజన విద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా శిక్షణ పొందిన డ్వాక్రా వాలంటీర్లకు పుస్తకాలు పంపిణీ చేశారు. నిడమర్రు మండలంలోని డ్వాక్రా గ్రూపు మహిళలలో మొదటి విడతగా 270 మంది నిరక్షరాసులను గుర్తించి, వీరందరినీ అక్షరాస్యులుగా చేసేందుకు 27మంది వలంటీర్లను నియమించినట్లు సత్యనారాయణ పేర్కొన్నారు. వీరంతా ఆయా గ్రామాల్లోని నిరక్షరాస్యులకు 3 నెలల పాటు ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తీర్ణత కోసంపరీక్షలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రత్న కుమార్, డ్వాక్రా సిసిలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం హర్షణీయం

విశాలాంధ్ర-ముదినేపల్లి : ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు అన్ని హంగులతో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం హర్షణీయమని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విజయవాడలో మంత్రి నారా లోకేష్ లాంచనంగా ఈ పథకాన్ని ప్రారంభిస్తుండగా ముదినేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభించే కార్యక్రమానికి ఎన్డీఏ నాయకులు పాల్గొనాలని నరసింహారావు కోరారు. నిర్మాణాత్మక చర్యలతో శ్రీకారం చుట్టిన పథకం విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మహిళాభివృద్ధికి సావిత్రీభాయి పూలే సేవలు ఎనలేనివి

విశాలాంధ్ర- కామవరపుకోట: సావిత్రిబాయి పూలే ఆశయాలను అనుసరించాలని సిపిఐ మండల కార్యదర్శి టీవీఎస్ రాజు పేర్కొన్నారు. భారతీయ మహిళా సంఘసంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే జయంతిని సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో శుక్రవారం కామవరపుకోట మీ సేవ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి టీవీఎస్ రాజు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ షేక్ ఇబ్రహీం పూలమాలవేసి నివాళులర్పించారు. ఇబ్రహీం అధ్యక్షతన జరిగిన సావిత్రిబాయి పూలే జయంతి సభలో టీవీఎస్ రాజు మాట్లాడుతూ స్త్రీవాద ఉద్యమ నేతగా రచయితగా మహిళా ఉపాధ్యాయురాలుగా కుల మతాలకతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి అని కొనియాడారు. ఆధునిక విద్య ద్వారా మాత్రమే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని ఆమె అనే వారన్నారు. ఆ కాలంలోనే వితంతు స్త్రీలను వితంతు బ్రాహ్మణ మహిళలను సమీకరించి వారికి పునర్వివాహం చేసి పురుషాధిపత్యానికి వ్యతిరేకంగా సమాజంలో సగభాగం ఉన్న మహిళలకు సమాజంలో పురుషులతోపాటు సమాన హక్కులు కావాలని ఆమె ఆనాడే ఉద్యమించారన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ఫౌండేషన్ ట్రస్ట్ ప్రతినిధి కరివేపాకు శ్రీను, అభ్యుదయ బత్రాజుల సంక్షేమ సంఘం ప్రతినిధి తాడిగడప సీతారామరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆగిరిపల్లి: సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆగిరిపల్లిలో ఆమెకు ఘనంగా నివాళులర్పించారు.

అనం తరం ఎస్.టి.యు. సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మక్కే వేణుగోపాల రావు,కొవ్వలి కోటమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న పీఎఫ్, ఏపీ జి ఎల్ ఐ, సరెండర్ లీవ్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.టి.యు. సీనియర్ నాయకులు సిహెచ్ విఆర్ఎస్ సురేష్ కుమార్, తాడి ప్రసాద్, మూడి నరసింహారావు, యు.అర్.కె.రాజు,ఎన్ఏ విటల్, మండల ఆర్థిక కార్యదర్శి అంకం వెంకటేశ్వరరావు ,రిటైర్డ్ ఎస్టియు నాయకులు అబ్దుల్ హక్ పాల్గొన్నారు.

భీమవరం: బాలికా విద్యకు, మహిళా సాధికారతకు సావిత్రి బాయి పూలే బలమైన పునాదులు నిర్మించారని, ఆ మహనీయురాలి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ

పునరంకితం కావాలని ఆర్.ఆర్.డి.ఎస్.ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన అన్నారు. సావిత్రి బాయి పూలే జయంతి పురస్కరించుకుని కళాశాల ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ అధ్వర్యంలో శుక్రవారం జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నా వివక్షతకు గురవుతూనే ఉన్నారని ఆమె స్ఫూర్తితో అడ్డంకులను తొలగించుకుని ముందుకెళ్లాలని మహిళా సమాజాన్ని తట్టిలేపాలన్నారు. కార్యక్రమంలో ఉమెన్ ఎంపవరుమెంట్ సెల్ కన్వీనర్ ఎస్.లక్ష్మీకాంతం, అధ్యాపకులు రాజశేఖర్, పి.అమూల్య రావు, నరసింహారావు, సత్యనారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కుక్కునూరు : కుక్కునూరు మండలంలోని పెదరావి గూడెంలో సిపిఐ కుక్కునూరు మండల సమితి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. శాఖ కార్యదర్శి పల్లాల భిక్షం

అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ కుక్కునూరు మండల కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో మహిళ విద్య పట్ల వ్యతిరేకత ఉన్న కాలంలో తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలిగా ఎదిగిన గొప్ప మహిళా సావిత్రి బాయి అని కొనియాడారు. భయంకరమైన ప్లేగు వ్యాధి బారిన పడిన రోగులకు సేవ చేస్తూనే మరణించిన గొప్ప సేవకురాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి. సాయిబు, సోడే యాకుబ్, పానగల్ల. సోమయ్య, పల్లాల. మోహనరావు,మహిళా సమాఖ్య మండల మాజీ అధ్యక్షురాలు గాడిద వెంకటరమణ, పల్లాల ఈశ్వరమ్మ,కె. తిరుపతమ్మ పాల్గొన్నారు.

పాలకొల్లు : పాలకొల్లు పట్టణ పరిధిలోని జి.వి ఎస్.వి ఆర్.యం మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కర్నేన రోజారమణి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. భారతదేశ తొలి మహిళా సంఘ సంస్కర్త, ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. ముఖ్యంగా స్త్రీల

విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమ కారిణి అని పేర్కొన్నారు, వితంతువులకు వివాహాలు నిర్వహించారని చెప్పారు. సత్యశోధక సమాజంలో మహిళా విభాగాన్ని ఏర్పాటు చేసి కులాంతర వితంతు వివాహాలు జరిపించారని పేర్కొన్నారు. అనంతరం మహిళ ఉపాధ్యాయులైన చంద్రకళ, శశికళ, దుర్గ భవానిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవాని ప్రసాద్, త్రిమూర్తులు, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

టి నరసాపురం: మహిళలు సావిత్రి బాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని మండల విద్యాశాఖాధికారిణి ఎస్. కళ్యాణి అన్నారు. కృష్ణా పురం గ్రామంలో బంజారా బజరంగీ భేరీ సంఘం ఆధ్వర్యంలో

సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మండల విద్యాశాఖాధికారిణి కళ్యాణిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో ఉన్న మూఢనమ్మకాలు తొలగించ డానికి సత్యశోధక్ సమాజంను ఏర్పాటు చేసి మహిళా విద్యకు పాటుపడిన మహనీయురాలు సావిత్రి బాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి టి. రామ్మూర్తి, భూక్యా వేణు గోపాల్,మూడు రాము, జె. రత్నం తదితరులు పాల్గొన్నారు.

గణపవరం: గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం కళాశాల మహిళా సాధికారిత విభాగం, ఎన్. ఎస్. ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో భారత మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గొప్ప సంఘ సంస్కర్త అనీ, స్త్రీ విద్య కోసం పాఠశాలలు స్థాపించి మహిళా సాధికారతకు కృషి

చేశారనీ, సంస్కరణకు మొదటి అడుగు వేసిన ఇటువంటి మహనీయుల జీవిత విశేషాలను తెలుసుకుని విద్యార్థులు స్ఫూర్తిని పొందాలని అన్నారు. కార్యక్రమంలో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి మధురాజు, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ సి. హెచ్. చైతన్య, మహిళా సాధికారిత విభాగం కన్వీనర్ డాక్టర్ కె. స్వరూప రాణి, ఎన్. ఎస్. ఎస్ యూనిట్ -1 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి. వెంకటరమణ,అధ్యాపకులు డాక్టర్ టి. అక్కిరాజు, ఎన్. వి. ఎన్. బి. శ్రీనివాస రావు, పి. భాస్కర్ రావు, డాక్టర్ షేక్ పర్వీన్, షేక్ మొయిన్ అన్సారీ, బి. రాణిదుర్గ , ఎస్. వెంకన్న బాబు 80 మంది విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

కలిదిండి: మహిళలు, అట్టడుగు కులాల కోసం పనిచేసిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని మట్టగుంట గ్రామంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి కూటమి నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ

సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ బ్రిటిష్ పాలనలో భారతదేశంలో మహిళల హక్కుల కోసం సావిత్రిబాయి పూలే పోరాడారని తెలిపారు. జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస చక్రవర్తి మాట్లాడుతూ జ్యోతిరావు పూలేతో కలిసి గర్భిణులు, అత్యాచార బాధితుల కోసం 'ప్రతి బంధన్ గృహ ' అనే సంరక్షణ కేంద్రాన్ని ప్రారంభించి సేవ చేశారని క కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బళ్ల రాజు, కోపనాతి వెంకటేశ్వరరావు, తిరుమలశెట్టి ఈశ్వరపరశురాముడు, ఒడుగు గణపతి, కొల్లాటి సత్యనారాయణ, నాగరాజు, బొమ్మిడి వడ్డీ కాసులు తదితరులు పాల్గొన్నారు.

లింగపాలెం: సావిత్రిబాయి జయంతి వేడుకలను ధర్మాజీ

గూడెం శ్రీ సాయి ప్రతిభ జూనియర్ కాలేజీలో నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి కరస్పాండెంట్ సుజాత కుమారి, అధ్యాపక సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి గొప్పతనాన్ని వివరించారు.

మండవల్లి: మహిళా విద్యకు మార్గదర్శకురాలు దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా మహిళలు, అట్టడుగు కులాల కోసం పనిచేసిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని ప్రధానోపాధ్యాయులు కేఎస్ఎస్ఆర్ ఆంజనేయులు అన్నారు.మండవల్లి మండలం చింతపాడు గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి ఎస్ఎంసి సభ్యులు,ఉపాధ్యాయులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ పాలనలో

భారతదేశంలో మహిళల హక్కుల కోసం పోరాడిన సావిత్రిబాయి పూలే జీవితం నేటి మహిళలకు ఆదర్శమన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్,వెంకటేశ్వరరావు,శారదా రాణి,రోజా రాణి,స్వప్న,మధుమతి,రవి, నగేష్,శంకర్, సుబ్బారావు, నోబుల్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సైన్స్ ఫెయిర్ విజయవంతం చేయండి - డీఈవో

విశాలాంధ్ర-వీరవాసరం: శనివారం స్థానిక ఎంఆర్కే జడ్పీ హైస్కూల్ లో జరిగే జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ను విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి నారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన అధ్యక్షతన హైస్కూల్ లో జరిగిన సైన్స్ ఫెయిర్ సన్నాహక సభలో మాట్లాడుతూ మండల స్థాయిలో గెలుపొందిన విజేతలందరూ దీనిలో పాల్గొని సైన్స్ ఫెయిర్ ను విజయవంతం చేయాలని కోరారు. సైన్స్ ఫెయిర్ విజయవంతం కోసం వివిధ కమిటీలను ఏర్పరచి పని విభజన చేశారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష అసిస్టెంట్ కో ఆర్డినేటర్ పి.శ్యాం సుందర్, జిల్లా సైన్స్ ఆఫీసర్ వి.యం.జడ్, శ్యామ్ ప్రసాద్, మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళా కానిస్టేబుళ్ల దేహదారుఢ్య పరీక్షలకు 242 మంది హాజరు

విశాలాంధ్ర ప్రతినిధి ఏలూరు : గత మూడు రోజులుగా ఏలూరులో కొనసాగుతున్న కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం జరిగిన మహిళా కానిస్టేబుల్ పరీక్షలకు ఉమ్మడి

పశ్చిమ గోదావరి జిల్లా నుండి 490 మహిళా అభ్యర్థులకు హాల్ టికెట్ ఇవ్వగా 242 మంది హాజరు కావడంతో 102 మహిళా అభ్యర్థులు ఎంపికయ్యారు. ఈ దేహదారుఢ్య పరీక్షలను జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ స్వీయ పర్యవేక్షణ చేస్తున్నారు. పరీక్షలు జరుగుతున్న పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ప్రాంగణంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి పరీక్షలు హాజరయ్యే అభ్యర్థుల కోసం అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశారు. సాంకేతిక పరిజ్ఞానం, సీసీటీవీ పర్యవేక్షణ, డ్రోన్ కెమెరాలు ద్వారా పారదర్శకత, నిష్పక్షపాతంగా దేహదారుఢ్య నిర్వహణ చేస్తున్నారు. 1600 మీటర్ల పరుగులో డిస్ క్వాలిఫై అయిన వారిని మిగతా ఈవెంట్ లకు అనుమతి లేదని ఎస్పీ కిషోర్ స్పష్టం చేశారు.

చీరకు నిప్పంటుకొని వృద్ధురాలి మృతి

విశాలాంధ్ర-టి నరసాపురం: చీరకు నిప్పంటుకొని వృద్ధురాలు మృతి చెందిన సంఘటన పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎం. జయబాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం అల్లంచర్ల రాజు పాలెం గ్రామానికి చెందిన శీలం సీతా రావమ్మ (61) డిసెంబర్ 31వ తేదీ సాయంత్రం ఇంటి వద్ద చలి మంట కాచుకొంటుండగా ప్రమాదవశాత్తూ చీరకు నిప్పంటుకోవడంతో కేకలు వేసింది. స్థానికులు కుటుంబ సభ్యులు 108లో చింతలపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ జనవరి ఒకటవ తేదీ మృతి చెందింది.మృతురాలు కుమార్తె యడ్లపల్లి నాగలక్ష్మి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

స్టడీ మెటీరియల్ అందజేత

విశాలాంధ్ర-లింగపాలెం: పదవ తరగతిలో వెనకబడిన విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఎంత గానో ఉపయోగ పడు తుందని మండల విద్యా శాఖ అధికారులు కంట రామారావు, జే. రవీంద్ర అన్నారు. మండలంలోని 8 ఉన్నత పాఠశాలలకు సంబంధించి 394

మంది విద్యార్థులకు శుక్రవారం విజయకేతనం స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు పాల్గొన్నారు.

గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం

విశాలాంధ్ర-ఉండి : గర్భిణీలకు, బాలింతలకు, కిషోర్ బాలికలకు ప్రభుత్వం అందించే బలమైన పౌష్టికాహారం క్రమం తప్పకుండా అందజేయడం జరుగుతుందని ఎండగండి సెక్టార్ సూపర్వైజర్ సూర్య అన్నారు. మండల పరిధిలోని ఎండగండి అంగన్వాడి కేంద్రంలో విలేజ్ హెల్త్ న్యూట్రిషన్ డే కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా సూర్య మాట్లాడుతూ

గర్భిణీలకు, బాలింతలకు, రక్తహీనత వల్ల అనేక అనర్థాలు చోటుచేసుకుంటాయని వివరించారు. గర్భిణీలకు, బాలింతలకు, రక్తహీనత నివారణకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. రక్తహీనతను అధిగమించేందుకు ప్రభుత్వం అందించే బలమైన పౌష్టికాహారం వారికి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మూడు నుండి 6 సంవత్సరాల పిల్లలకు అందించే సేవలను పిల్లల తల్లులకు వివరించారు. ఈ కార్యక్ర మంలో ఎన్. సాహితి, ఏఎన్ఎం డి. రామలక్ష్మి, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - పాలకొల్లు : నిజాన్ని నిర్భయంగా ధైర్యంగా విశాలాంధ్ర దినపత్రిక పదునైన వార్తల రూపంలో వెలుగులోకి తీసుకురావడం అభినందనీయ మని, పాలకొల్లు మండల ఈవో పిఆర్ అండ్ ఆర్డి 'తాళ్ల మూర్తిబాబు' అన్నారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో విశాలాంధ్ర 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను, మూర్తి బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన, పేద వర్గాలకు జరుగుతున్న అవినీతిని, అన్యాయాన్ని వార్తల ద్వారా ప్రపంచానికి బట్టబయలు చేయడంలో విశాలాంధ్ర జాతీయ దినపత్రిక ఎప్పుడూ ముందుంటుం దన్నారు. ధనార్జనే పరమావధిగా నడుస్తున్న ఈ రోజుల్లో విశాలాంధ్ర దినపత్రిక సామాన్యులకు అండగా ఉండటం గొప్ప విషయమన్నారు. విశాలాంధ్ర క్యాలెండర్‌ను తాను ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు.

నిజాలను నిర్భయంగా ప్రచురించే పత్రిక విశాలాంధ్ర

విశాలాంధ్ర - బుట్టాయిగూడెం: ప్రభుత్వ వ్యతిరేక విధానాలను తూర్పారబడుతూ, నిజాలను నిర్భయంగా వెలువరించే పత్రిక విశా లాంధ్ర అని ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ చైర్మన్ శ్రీనివాసులు అన్నారు. పోలవరంలోని ఆయన నివాసంలో శుక్రవారం విశాలాంధ్ర దినపత్రిక

నూతన క్యాలెండర్ను శ్రీని వాసులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్తల సేకరణలో నిజాయితీని కనపరుస్తూ బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సు కోసం విశాలాంధ్ర కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. రానున్న కాలంలో మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షిస్తూ విశాలాంధ్ర దినపత్రిక యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుబ్బ రాంబాబు, మానికల శ్రీను విశాలాంధ్ర రిపోర్టర్ మద్రి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

శ్రీమావుళ్ళమ్మ జాతరకు పగడ్బందీగా ఏర్పాట్లు

విశాలాంధ్ర -భీమవరం: శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల ఏర్పాట్లను పగడ్బందీగా పూర్తి చేయాలని జిల్లాసావిత్రి బాయి పూలే జయంతి రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులకు చూపించారు. శుక్రవారం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు అధ్యక్షతన, శాసన సభ్యులు పులపర్తి రామాంజనేయులు సంయుక్తంగా శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి 61వ జాతర మహోత్సవ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ జనవరి 13 నుండి ఫిబ్రవరి 14 వరకు నిర్వహించే భీమవరం శ్రీ మావుళ్ళమ్మ జాతర మహోత్సవాలలో భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. పోలీస్ శాఖ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలన్నారు. శిష్టుల వారీగా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని, త్రాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్‌కు సూచించారు. జాతర కమిటీ అధ్యక్షులు, సభ్యులు భక్తులకు మంచి దర్శనం అందేలా సహాయ, సహకారాలను అందించాలని కోరారు. భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ గత 60 సంవత్సరాలుగా శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి జాతరను నీరుల్లి, కూరగాయల వర్తక సంఘం ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తేనే జాతర మహోత్సవాలను విజయవంతం చేస్తామన్నారు. జనవరి 13, 14, 15 తేదీల్లో ఇతర రాష్ట్రాల నుండి వేలాదిమంది భక్తులు వస్తారని ఇందుకు తగిన ఏర్పాట్లను పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, ఆర్డీఓ కె.ప్రవీణ్ కుమార్‌రెడ్డి, జిల్లా దేవాదాయ శాఖ అధికారి ఇ.సుబ్బారావు, ఆలయ ఈఓ, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మినగేష్, భీమవరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.నాగరాజు, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

PASSPORT LOST

Dumpala Govinda S/O Bassaya, D.No.26-14-37, Sai Siri Apartments, Bhimavaram-2, W.G. Dt., I have recently lost my passport with bearing number: B1779422, by me on 20-12-2024 near bsnl office, Sreerampuram while I'm going home after an Aadhaar Enquiry. So if anybody, inform to the above address.

పాలకుల విధానాలపై పోరాడుదాం

విశాలాంధ్ర-తణుకు : వ్యవసాయరంగాన్ని సంక్షోభంలోకి నెట్టి వేస్తున్న పాలకుల విధానాలపై, రైతాంగం పండించే పంటలకు గిట్టుబాటు ధరలపై పోరాడదామని రైతు కూలీ సంఘం (ఆం.ప్ర) సావనీరు ఆవిష్కరణ సభలో

వక్తలు పిలుపు నిచ్చారు. రైతు కూలీ సంఘం (ఆం.ప్ర) రాష్ట్ర మహాసభల సావనీరు ఆవిష్కరణ సభ తణుకులోని సురాజ్య భవనంలో రైతు కూలీ సంఘం (ఆం.ప్ర) ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సభకు రైతు కూలీ సంఘం (ఆం.ప్ర) రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ బాషా అధ్యక్షత వహించారు. ముందుగా రాష్ట్ర మహాసభల సావనీరును దారి దీపం పత్రిక సంపాదకులు డివిఎస్ వర్మ ఆవిష్కరించి మాట్లాడుతూ వ్యవసాయరంగం తీవ్రమైన సంక్షోభంలో ఉందని, ప్రభుత్వాలు ఉద్దేశపూర్వకంగా వ్యవసాయ రంగాన్ని సంక్షోభం లోకి నెట్టి వేస్తున్నాయని అన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజలకు వాస్తవాలను వివరించి వారిని ఉద్యమాల్లోకి తీసుకురావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ముఖ్య వక్తగా వచ్చిన రైతు కూలీ సంఘం (ఆం.ప్ర) రాష్ట్ర అధ్యక్షులు ఎస్. ఝాన్సీ మాట్లాడుతూ 70 ఏళ్లుగా పాలకులు అమలు చేస్తున్న సామ్రాజ్యవాద అనుకూల విధానాల ఫలితంగానే వ్యవసాయ రంగం తీవ్రమైన సంక్షోభంలో కూరుకు పోయిందన్నారు. ఈ సభలో రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక నాయకులు సంకు మనోరమ, ఏఐటీయూసీ నాయకులు కోనాల భీమారావు, డాక్టర్ రమేష్ చంద్రబాబు, రైతు కూలీ సంఘం (ఆం.ప్ర) రాష్ట్ర కార్యదర్శి దంతులూరి వర్మ, సామాజిక న్యాయ పోరాట సమితి నాయకులు పి. మురళి కుమార్ తదితరులు మాట్లాడారు. ప్రజా కళాకారులు పాటలతో సభికులను ఉత్తేజపరిచారు.

ఎకో-సెన్సిటివ్ జోన్‌పై 6న గ్రామసభలు

విశాలాంధ్ర - గణపవరం: పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు, ఉండి, పెంటపాడు, గణపవరం, కాళ్ల మండలాలలో ఎకో-సెన్సిటివ్ జోన్ ఖరారుపై జనవరి 6న గ్రామ సభలను నిర్వహించనున్నట్లు ఎకో సెన్సిటివ్ జోన్ జిల్లా మానిటరింగ్ కమిటీ చైర్మన్ మరియు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి శుక్రవారం తెలిపారు. కొల్లేరు అభయారణ్యం చుట్టు ప్రక్కల ఎకో-సెన్సిటివ్ జోన్ ఖరారు చేయడంపై ఆకివీడు, ఉండి, పెంటపాడు, గణపవరం, కాళ్ల మండలాలలోని తహసిల్దార్ కార్యాలయాల వద్ద జనవరి 6వ తేదీన గ్రామ సభలను నిర్వహించి అవగాహన కల్పించడంతోపాటు ప్రజల నుండి అభిప్రాయాలను స్వీకరించనున్నట్లు తెలిపారు. జనవరి 6వ తేదీన ఆకివీడు మండలంలో మధ్యాహ్నం 1.00 గం.ల నుండి

సా.5.00 గం.ల వరకు, మిగిలిన నాలుగు మండలాల్లో మధ్యాహ్నం 3.00 గం.ల నుండి సా.5.00 గం.ల వరకు గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా మండలాలకు సంబంధించి కొల్లేరు పరిధిలోని ప్రజలు గ్రామసభలకు హాజరై అభిప్రాయా లను తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.

పూజితకు ప్రథమస్థానం

విశాలాంధ్ర-కాళ్ళ : ఇటీవల భీమవరం చింతలపాటి బాపిరాజు ఉన్నత పాఠశాలలో వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన బాలోత్సవం రెండవ సంబరాల్లో మండలంలోని మెండి ఎంపీపీఎస్ విద్యార్థిని పూజిత ఫ్యాన్సీ డ్రెస్ జూనియర్ విభాగంలో ప్రథమ స్థానం పొందిందని ప్రధానోపాధ్యాయులు కోట పవన్ తెలియజేశారు. గ్రామ సర్పంచ్ తానింకి నాగరాజు, జడ్పిటిసి, ఎంపిటిసి, గ్రామస్తులు పూజితను, ఉపాధ్యాయుని బేబీ ప్రశాంతిలను

అభినందించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ పట్టాభి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

పేపకాయల రాజు ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా కాకినాడ అర్బన్ పరిధిలోని జగన్నాధపురంలో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేపకాయల రాజు శుక్రవారం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. విష్ణాలయం, ముని సిబ్ జంక్షన్, అన్నంఘాటి పరిసర ప్రాంతాల్లో పట్టభద్రులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. పట్టభద్రుల గళాన్ని శాసనమండలిలో వినిపించేందుకు రాజకీయాలకు అతీతంగా పోటీ చేస్తున్నానని, పట్టభద్ర సోదర, సోదరీమణులు అందరూ నాకు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

6న కాకినాడులో జాబ్‌మేళా

విశాలాంధ్ర - కాకినాడ : వికాన" ఆధ్వర్యంలో ఈనెల 06వ తేదీ సోమవారం "వికాన" కార్యాలయం, కలెక్టరేట్, కాకినాడలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నారు. ఈ జాబ్‌మేళాలో హాల్మార్క్ గ్లోబల్ టెక్నాలజీస్ లి. కంపెనీలో అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. వివరాలకు 7799376111 సంప్ర దించాలన్నారు.

అంగరలో గ్యాస్ లీకేజీ

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం అంగర గ్రామంలో గ్యాస్ లికేజ్ కలకలం రేపింది. ఓఎన్జీసీ గ్యాస్ పైపులైన్ నుండి లీకేజీ ఏర్పడడంతో, గ్రామస్తులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. వెంటనే స్థానిక అధికారులు అప్రమత్తమయ్యారు. ఓఎన్జిసి సిబ్బంది, ఫైర్ సిబ్బందితో కలిసి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. దీంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. వరకు ఎటువంటి ప్రాణనష్టం సంభవించలేదు, అయితే గ్రామస్తులు ఇంకా భయాందోళనలో ఉన్నారు. అధికారులు గ్యాస్ లికేజ్‌పై పూర్తి విచారణ జరుపుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు ఎదురుకాకుండా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. కార్యక్రమంలో మండపేట రూరల్ సీఐ పి దొరరాజు, అంగర ఎస్సై డి రవికుమార్, వీఆర్వోలు, వీఆర్ఏలు, ఓఎన్జీసి సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా బాలమందిర్‌లో సావిత్రిబాయి ఫూలే జయంతి

విశాలాంధ్ర - కొత్తపేట : కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూల్‌లో సావిత్రిబాయి ఫూలే 194వ జయంతి సందర్భంగా పాఠశాలలో సావిత్రిబాయి చిత్రపటానికి కరస్పాండెంట్ అనురాధ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుడుగా 'సంపతి'

విశాలాంధ్ర - కొత్తపేట : కొత్తపేట మండల బిజెపి అధ్యక్షనిగా సంపతి కనకేశ్వర రావును ఏకగ్రీవంగా స్థానిక బొడిపాలెం వంతెన వద్ద కనకేశ్వరావు నివాసంలో మండల బీజేపీ అధ్యక్షుడు పాలాటి మాధవ స్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కొత్తపేట ఎన్నికల అధికారి శిష్టా కుటుంబరావు, ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. మండల బీజేపీ అధ్యక్షుడు ఎన్నికల్లో భాగంగా సంపతి కనకేశ్వరావు ఒక్కరే నామినేషన్ వేయడం ద్వారా బూత్ అధ్యక్షులు, క్రియాశీలక సభ్యులు ఏకాభిప్రాయంతో మండల అధ్యక్షుడుగా సంపతి కనకేశ్వరావుని ఎన్నుకున్నారు. కొత్తపేట మండల ప్రతినిధిగా పాలూరి జయ ప్రకాష్ నారాయణ(జేపీ)ని ఎన్నుకున్నారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు నూతన మండల అధ్యక్షుడుకి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు, రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం, అమలాపురం పార్లమెంట్ కన్వీనర్ ఇళ్ల సత్యనారాయణ, నియోజకవర్గ కన్వీనర్ అయినవెల్లి సత్తిబాబు పాల్గొన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు కోటిపల్లి సుబ్రహ్మణ్యం, భామిడిపాటి లక్ష్మీనారాయణ, అసంబ్లీ కో కన్వీనర్ కోటిపల్లి దామోదర్, జిల్లా బీజేపీ కార్యదర్శి గొల కోటి వెంకటేశ్వరరావు, మోర్చా కోశాధికారి బల్ల రాజు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఇళ్ల పల్లంశెట్టి, సతీష్, యువ మోర్చా మండల అధ్యక్షుడు వి కిరణ్, శ్రీనివాస్, శ్రీరామ్ ప్రసాద్ పాల్గొన్నారు.

మంత్రి సుభాష్‌పై అసత్య ఆరోపణలు

- ☞మేడిశెట్టి ఇజ్రాయేల్‌ను పార్టీ నుంచి బహిష్కరించాలి
- ☞మంత్రి కి క్షమాపణలు చెప్పాలి
- ☞బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తే ఊరుకోం
- ☞మేడిశెట్టి పై కూటమి నాయకుల తీవ్ర ఆగ్రహం

విశాలాంధ్ర - అమలాపురం : సోషల్ మీడియా వేదికగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పై మేడిశెట్టి ఇజ్రాయిల్ అనే వ్యక్తి చేస్తున్న అసత్య ప్రచారాలుపై రామచంద్రపురంలోని కూటమి నాయకులు ముక్త కంఠంతో ఖండించారు. ఉమ్మడి పార్టీ కార్యాలయంలో శుక్రవారం కూటమి నాయకులు మీడియా సమావేశంలో లో కూటమి పార్టీ నాయకులు పితాని వీరభద్రరావు, టేకిమూడి సత్యనారాయణ, పెంకే సాంబశివరావు, కంచుమర్తి బాబురావు, దంగేటి గౌరీ శంకర్, కోట తాతబ్బాయిలు మాట్లాడుతూ టీడీపీ సభ్యునిగా చెప్పుకుంటూ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ వైసీపీకి కోవర్టుగా ఇజ్రాయెల్ పనిచేస్తున్నారని దుయ్యబట్టారు. మంత్రి సుభాష్ పై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ నీతి నిబద్ధతకు మారుపేరని, పార్టీలో ఏనాడూ కనిపించని, పనిచేయని ఇజ్రాయెల్ పార్టీ మనిషిగా ఎలా చెప్పుకుంటారని ప్రశ్నించారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, సమన్వయం పాటిస్తున్నామని తీవ్రంగా హెచ్చరించారు. రామచంద్రపురం నియోజకవర్గాన్ని నీతి, నిబద్ధతతో ప్రణాళిక బద్ధంగా సుమారు రూ. 300 కోట్లతో అభివృద్ధి చేస్తున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌పై వ్యక్తిగత కక్షతో అసత్య ప్రచారం చేస్తే తగిన విధంగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. తక్షణం మంత్రి సుభాష్‌కి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. చౌకబారు మాటలతో, తప్పుడు ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. మంత్రి సుభాష్ పై సోషల్ మీడియాలో బురద చెల్లే ప్రయత్నం, ఆయన ప్రతిష్టను తగ్గించే విధంగా దిగజారుడు వ్యాఖ్యలు చేసినందున పోలీసు యంత్రాంగం ఇజ్రాయెల్ పై కేసు నమోదు చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని కూటమి నాయకులు డిమాండ్ చేశారు. రామచంద్రపురం నియోజవర్గంలో కుల మతాలకు అతీతంగా ఐక్యంగా, సామరస్యంగా ఉంటున్న ప్రజల్లో కులచిచ్చు పెడుతూ, పబ్బం గడుపుకుంటున్నాడని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టతకు భంగం కలిగిస్తూ, రాష్ట్ర మంత్రి సుభాష్ పై దుష్ప్రచారం చేస్తున్న మేడిశెట్టి ఇజ్రాయేల్‌ను తక్షణమే పార్టీ నుంచి బహిష్కరించి, క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఏకగ్రీవంగా తీర్మానం చేస్తూ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. కనీస విలువలు లేని మేడిశెట్టి ఇజ్రాయేల్‌కు మంత్రి సుభాష్‌ని విమర్శించే అర్హత, స్థాయి ఉందా అని ప్రశ్నించారు. తాళ్ల పొలం గ్రామంలో దళితుడైన పండు రమేష్ పై తీవ్రంగా దాడి చేసి కొట్టి, హత్యాయత్నానికి ప్రయత్నించి, అతని వాహనాన్ని తగలబెట్టిన దుండగులపై పోలీసులు తక్షణం చర్యలు తీసుకోవాలని కూటమి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

జెఎన్‌టియుకెలో సావిత్రీబాయిఫూలే జయంతి

విశాలాంధ్ర - కాకినాడ : ప్రముఖ సంఘ సంస్కర్త, భారత ప్రప్రథమ మహిళా ఉపాధ్యాయిని క్రాంతి జ్యోతి సావిత్రీబాయి ఫూలే 194వ జయంతి వేడుకలను ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఐఎస్‌టి) వద్ద ఘనంగా నిర్వహించారు. ఇఓడబ్ల్యుజి ఇన్‌ఛార్జి డైరెక్టర్ ప్రొ యువి రత్నకుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ కెవిఎస్‌జి మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరు కాగా గౌరవ అతిథులుగా ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ వి రవీంద్రనాథ్, యుసిఇకె ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ ప్రొ ఎన్ మోహన్‌రావులు విచ్చేసి సావిత్రీ బాయి ఫూలే విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ కెవిఎస్‌జి మురళీకృష్ణ మాట్లాడుతూ మహిళల విద్యాభివృద్ధి కోసం పాటుపడిన మహిళా చైతన్యమూర్తి, సమాజంలో రుగ్మతలు రూపుమాపడానికి విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి ఫూలే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డిసి డైరెక్టర్ ప్రొ పి సుబ్బారావు, ఐఎస్‌టి డైరెక్టర్ ప్రొ ఏఎం ప్రసాద్, ఐక్యూఏసి డైరెక్టర్ ప్రొ ఎంహెచ్‌ఎం కృష్ణప్రసాద్, ఐఐఐపి&టి డైరెక్టర్ ప్రొ బిటి కృష్ణ, ఎఫ్‌యుఆర్ డైరెక్టర్ ప్రొ ఏ స్వర్ణకుమారి, యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్ ప్రొ ఎం స్వరూపారాణి, ఎస్సీ ఎస్టీ లైజన్ ఆఫీసర్ ఎం కుమారస్వామి, విభాగాధిపతులు, మహిళా అధ్యాపకులు, అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులపై రైతులు మొగ్గు చూపాలి

విశాలాంధ్ర - గోపాలపురం : అంతర్జాతీయ మార్కెట్ కు అనుగుణంగా పొగాకును పండించి గిట్టు బాటు ధర పొందుకోవాలని టొబాకో బోర్డు విస్తరణాధికారి జి. దామోదర్ రైతులకు తెలిపారు. శక్రవారం స్థానిక టొబాకో బోర్డు వేలం కేంద్రం నందు బోర్డు ప్రారంభించి 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎన్.ఎల్.ఎస్ రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దామోదర్ మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణానికి అనుగుణంగా శాస్త్రవేత్తలు సూచించిన సూచనల మేరకు పురుగు మందులు వాడాలని అన్నారు. రసాయనిక ఎరువులను తగ్గించి సేంద్రియ ఎరువులపై మొగ్గు చూపాలని కోరారు. సిటిఆర్ఐ శాస్త్రవేత్త సుబ్బయ్య, టొబాకో బోర్డు ఆక్షన్ మేనేజర్ కె వి రామాంజనేయులు, ఏ ఎస్ అమూల్ డి శ్యామ్, దేవరపల్లి ఏఎస్ కే, హేమస్మిత, కొయ్యలగూడెం బోర్డు ఏఎస్ గ్రేస్ మార్గరేట్, జంగారెడ్డిగూడెం బోర్డు -1,2 ఏ ఎస్ లు బి. శ్రీహరి, సురేంద్ర రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు విల్లూరి రాంబాబు, దుగ్గిరాల రాంబాబు, గద్దె శేషగిరిరావు, ఉండవల్లి సత్యనారాయణ, నందమూరి సత్యనారాయణ, గెడా.భాస్కరరావు పలువురు రైతులు పాల్గొన్నారు.

చౌకధరల దుకాణాలకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - గోపాలపురం : మండల పరిధిలో ఖాళీగా ఉన్న చౌక ధరల దుకాణాలకు శాశ్వత ప్రతిపాదికన భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్టు తహసిల్దార్ కే. అజయ్ బాబు తెలిపారు. శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తహసీల్దార్ అజయ్ బాబు మాట్లాడుతూ మండల పరిధిలో వివిధ కేటగిరీలకు చెందిన రేషన్ దుకాణాలకు అభ్యర్థుల నియామకంలో భాగంగా స్థానిక షాప్ నెంబర్ 2 నుండి బీసీ ఏ, చిట్యాల మహిళ, (ఈ డబ్ల్యూ ఎస్) షాప్ నంబర్ 21నకు స్పోర్ట్స్ కోటాకు చెందిన జనరల్ అభ్యర్థి, సంజీవపురం షాప్ నెంబర్ 25 కు ఎస్సీ మహిళ, రేగులగుంట షాప్ నెంబర్ 26 కు ఓసీ జనరల్ ,రాజంపాలెం షాప్ నెంబర్ 30 నాకు ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ లేక దృష్టి మాధ్యమం గల జనరల్ , షాప్ నెంబర్ 39 ఎస్సీ మహిళల, గోపాలపురంలో 44 జనరల్ కేటగిరీలోని ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు కేటాయించడం జరిగిందన్నారు. అభ్యర్థులు ఈనెల 10వ తేదీలోగా సంబంధిత ధ్రువపత్రాల దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

రోటరీ క్లబ్ ఫ్యాన్లు అందజేత

విశాలాంధ్ర - కరప : కరప మండలం కరప గ్రామంలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే వెల్ఫేర్ హాస్టల్‌కు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 15 ఫ్యాన్‌లో అందజేయడం జరిగిందని కరప గ్రామ మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు తెలిపారు. ప్రిన్సిపాల్ కెవి రామకృష్ణారావుకి వీటిని అందజేయడం జరిగిందని తెలిపారు.

పన్నులు చెల్లించాలి

విశాలాంధ్ర-కొవ్వూరు: ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించినట్లయితే మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడుస్తుందని రీజనల్ డైరెక్టర్ కం ఆప్టిలేట్ కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు అన్నారు శుక్రవారం కొవ్వూరు పట్టణంలోని లెటర్ క్లబ్ నందు కోనసీమ తూర్పుగోదావరి జిల్లాల పరిధిలోని ఆరు మున్సిపాలిటీల అడ్మినిస్ట్రేషన్ విభాగంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలన్నారు.

గంజాయి ముఠా అరెస్టు

- 68.6 కేజీలు స్వాధీనం
- నలుగురి అరెస్టు
- ఎస్పీ విక్రాంత్ పాటిల్

విశాలాంధ్ర - జగ్గంపేట : గంజాయి ఉందనే అనుమానంతో పోలీసులు కారును ఆపేందుకు ప్రయత్నిస్తే వారిని ఢీకొట్టి పారిపోయే ప్రయత్నించంతో పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. వివరాల ప్రకారం సర్కిల్ కార్యాలయంలో కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కిర్లంపూడి మండలం కృష్ణవరం టోల్ గేట్ వద్ద ఎస్ఐ, సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తూ రాజమహేంద్రవరం వైపుకు వెళు తున్న కారును అనుమానంతో ఆపేందుకు ప్రయత్నించారన్నారు. ఐతే ఆ కారు ఆపకుండా మా కాని స్టేబుల్ ఢీ కొని వెళ్లడంతో అతనికి గాయాలయ్యాయన్నారు. అతను ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నా దన్నారు. ఐతే ప్రాణాలకు తెగించి ఆ కారును బూరుగుపూడి వద్ద పట్టు కోవడం జరిగిందన్నారు. కారులో ఉన్న 68.6 కేజిల గంజాయిని, నాలుగు సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఉత్తరప్రదే శ్‌కు చెందిన తరుణ్ కుమార్, జాహిద్, ముస్తాకీమ్, మొహమ్మద్ జకీర్‌ఖా అనే నలుగురిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. గాయా లు పాలైన కానిస్టేబుల్ మెడికవర్ ఆస్పత్రికి తరలించి చికిత్స పొందుతు న్నదన్నారు. 24 గంటలు తిరగ కుండా ముఠాను పట్టుకోవడంలో ధైర్య సాహసాలు చేసిన జగ్గంపేట సిఐ వైఆర్‌కె శ్రీనివాస్, కిర్లంపూడి ఎస్ఐ సతీష్, వారి సిబ్బందిని, క్రైమ్ హెచ్‌సి జె నాగరాజును, కానిస్టేబుల్స్ అర్ లోవరాజు, టివిఎస్ దుర్గాప్రసాద్, అర్ జయరాంలను, హెూం గార్డ్స్ ప్రసా ద్, గిరిలను ఎస్పీ అభినందించా రు. ఈ సమావేశంలో డిఎస్పీ శ్రీహరి రాజు పాల్గొన్నారు.

బాలదుర్గమ్మ ఆలయంలో తులాభారం

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి బాలదుర్గమ్మ ఆలయంలో శుక్రవారం నాడు తులాభార కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. వీరవాసరం మండలం కొనితివాడ ఉత్తర గ్రామానికి చెందిన కేతా బాలాజీ దుర్గ భవాని దంపతుల కుమారులకు పటిక బెల్లంతో తులాభారం నిర్వహించారు. అంతకు ముందు బాలదుర్గమ్మ అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఆలయం అభివృద్ధి కమిటీ చైర్మన్ పైడికొండల సత్యనారాయణ కోశాధికారి కామిశెట్టి దుర్గారావు కమిటీ సభ్యులు గారపాటి అప్పారావు పైడికొండల శివయ్య కామిశెట్టి మంగ కామిశెట్టి ధర్మరాజు మాత్ర సీత మహిళా కమిటీ సభ్యులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నార

కరాటే పోటీల్లో హేమకు గోల్డ్‌మెడల్

విశాలాంధ్ర-దేవరపల్లి: 9వ జాతీయ కరాటే పోటీల్లో దేవరపల్లి శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించారు ఈ పోటీలలో చైతన్య స్కూల్ సకిర్రాకారిని వి హేమ కత విభాగంలో గోల్డ్ మెడల్ సాధించారు. అదేవిధంగా విద్యార్థులు కుమి తే విభాగంలో బ్రౌన్ బెల్టు ఎల్లో బెల్ట్ పర్సనల్ బెల్టు సాధించినట్లు శ్రీ చైతన్య పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కిషోర్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు శ్రీ చైతన్య స్కూల్లో జరిగిన కార్యక్రమంలో కరాటే లో గోల్డ్ మెడల్ సాధించిన క్రీడాకారిణి వి హేమను ఏజీఎం పార్థసారది, తదితరులు అభినందించారు.

రెవెన్యూ సదస్సులు వినియోగించుకోవాలి: తహసీల్దార్

విశాలాంధ్ర - కరప : కరప మండలం కొరుపల్లె, జెడ్ బావవరం గ్రామాల్లో రెవెన్యూ సదస్సు లు నిర్వహించామని తహసీల్దార్ సత్యనారా యణ పేర్కొన్నారు. భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని తహసీల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సర్వేయర్ విఆర్వోలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించుకోవాలి

విశాలాంధ్ర - మామిడికుదురు : రైతులు రెవెన్యూ సదస్సుల ద్వారా తమ సమస్యలు పరిష్క రించుకోవాలని మానేపల్లి నీటి సంఘం అధ్యక్షుడు మద్దాల తమ్మన్న అన్నారు. మాకన పాలెంలో శు క్రవారం సర్పంచ్ మద్దాల బాబురావు అధ్యక్షతన రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ సదస్సులో తహసీల్దార్ వైవి సుబ్రహ్మణ్యాచారి ప్రజల నుంచి అర్జీల స్వీకరించారు. ముందుగా ఈ సదస్సును ఉద్దేశించి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మద్దాల ప్రభాకర్, ఎంపీటీసీ వలవల సాయిబాబు, పంచాయతీ సెక్రెటరీ కె ప్రవీణ్, మరియు రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

హిమబిందు సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు సామాజిక ప్రభుత్వ ఆస్పత్రిలో దంత వైద్యురాలుగా ఉండవిల్లి హిమబిందు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని గుమ్మిలేరు గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు అన్నారు. మండల పరిసర ప్రాంతాల వాసులకు నిరంతరాయంగా అందిస్తున్న సేవలు వల్లన పేద ప్రజలకు నాణ్యమైన వైద్యంతో పాటు ఆర్థికంగా వెసులు బాటు లభిస్తుందన్నారు. గుమ్మిలేరు గ్రామస్తుల కోరిక మేరకు స్థానిక ఆస్పత్రిలో శుక్రవారం దంత వైద్యురాలు హిమబిందుకు సర్పంచ్ రాంబాబు పుష్ప గుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు.

వందేభారత్ రైలును సామర్లకోటలో నిలపాలి

కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కోరిన ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్

విశాలాంధ్ర - కాకినాడ : త్వరలో ప్రారంభం కానున్న విశాఖపట్నం-తిరుపతి నగరాల మధ్య నడిచే వందేభారత్ ట్రైన్‌కు సామర్లకోట జంక్షన్‌లో హాల్ట్ కల్పించాలని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు లేఖ రాశారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మా ట్లాడుతూ ప్రముఖ ఆధ్యాత్మిక నగరం తిరుపతికి నిత్యం వేలాదిమంది భక్తులు రాక పోకలు సాగిస్తున్న దృశ్యా ప్రస్తుతం నడుస్తున్న రైళ్లకు అదనంగా అత్యాధునిక సౌకర్యాలతో విశాఖ తిరుపతి మధ్య వందేభారత్ ట్రైన్ నడ పాలని కూటమి ఎంపీ లు గతంలో కేంద్రంపై ఒత్తిడి తేవడంతో త్వం లోనే విశాఖ-తిరుపతికి మధ్య వందే భారత్ ట్రైన్ నడిపేందుకు రైల్వే శాఖ కసరత్తు చేస్తుందని తెలిపారు. సామర్లకోట జంక్షన్‌లో వందే భారత్‌కు హాల్ట్ కల్పిస్తే కాకినాడ జిల్లా ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని, ఈ మేరకు రైల్వే శాఖ మంత్రికి లేఖ రాయడం జరిగిందని, త్వర లోనే ఢిల్లీలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి హాల్ట్ కోసం విన్నవిస్తానని ఎంపీ తెలిపారు.

ఘనంగా సావిత్రీబాయ్ పూలే జయంతి

విశాలాంధ్ర - జగ్గంపేట : స్థానిక ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం సావిత్రీ బాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ దేవరాపల్లి చెన్నారావు మాట్లాడుతూ పూలే భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యా యురాలుగా పనిచేశారని, మహిళా విద్యాభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారన్నారు. కళాశాల మహిళా సాధికారాతా విభాగం కన్వీనర్, తెలుగు అధ్యాపకురాలు సత్యలత మాట్లాడుతూ సావిత్రీ బాయి పూలే భారతదేశంలో మహి ళల హక్కుల కోసం, మహిళా సాధికారతకోసం ఎనలేని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బాలరాజు, ఐక్యూఏసీ కో ఆర్డి నేటర్ పివివి సత్యనారాయణ, భౌతికశాస్త్ర అధ్యాపకులు గోపాల కృష్ణ, వారణాసి మల్లికార్జునశర్మ, అకడమిక్ కో ఆర్డినేటర్ విశ్వేశ్వర్, ఝాన్సీ దేవి, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సావిత్రీబాయ్ విగ్రహావిష్కరణ : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పులి ప్రసాద్ ఏర్పాటు చేసిన సావిత్రి భాయ్ పూలే విగ్రహాన్ని శుక్రవారం ఆవిష్క రించారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి తుమ్మలపల్లి రమేష్, నాయకులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ రైతులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం యర్రంపాలెం గ్రామం నందు ఆయిల్ ఫామ్ రైతులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ డీజీఎం ఏఎస్ ప్రకాష్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ తోటలను వేసుకో వడం మూలంగా అధిక లాభాలను పొందవచ్చని తెలియచేసారు. ఆయిల్ ఫామ్ తోట పంట యొక్క ప్రాముఖ్యత, ప్రత్యేకతల గురించి వివరించారు. ఆదర్శ రైతు పాలకుర్తి ఆదినారాయణ మాట్లాడుతూ పామా యిల్ పంటలను సాగు చేయడం ద్వారా అధిక దిగుబడును సాధిస్తున్నానని మిగతా రైతులు పంటను ప్రోత్సహించి ఆదాయ మార్గాలను పెంచుకోవచ్చని తెలియజేశారు. కంపెనీ సిబ్బంది ఎస్ వీర్రాజు, సిహెచ్ దుర్గా ప్రసాద్, విఏఏ సుమిత్ర, రైతులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

విశాలాంధ్ర - కరప : న్యాచురల్ పెస్ట్ మేనేజ్మెంట్ రాష్ట్రస్థాయి వర్క్ షాప్ శిక్షణ కార్యక్రమాన్ని కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం జి రంగంపేటలో ప్రకృతి వ్యవసాయ రైతు పాటి శ్రీను వ్యవసాయ క్షేత్రంలో గత ఆరు రోజులుగా శిక్షణా కార్యక్రమాన్ని కాకినాడ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఎలియాజర్ ఆధ్వర్యంలో నిర్వహించగా 23 జిల్లాల నుండి ఎన్‌పిఎం షాపు యజమానులు హాజరయ్యారని తెలిపారు. కరప మండలం నుండి ఎన్ఎఫ్ఏ అప్పలనా యుడు, ఎంటి రామలక్ష్మి, ఎంటి గణేష్, ఎన్‌పిఎం ఎంటి శివ చక్రం, గోపాలకృష్ణులు పాల్గొన్నారు.

చార్టెర్ గవర్నర్‌గా కాళీకృషి నియామకం

విశాలాంధ్ర-దేవరపల్లి: వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా చార్టెర్ గవర్నర్ గా దేవరపల్లి మండలం దేవరపల్లి గ్రామానికి చెందిన శ్రీకాకుళపు కాళీ కృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు శ్రీ వాసవి జాగృతి ఇంటర్నేషనల్ అధ్యక్షుడు తిరివేది వేణుగోపాల్ దారా శ్రీనివాసులు నియామక పత్రాలను డాక్టర్ శ్రీకాకుళపు కాళీ కృష్ణ అందజేశారు. వాసవి జాగృతి ఇంటర్నేషనల్ చార్టెరగవర్నర్గా శ్రీకాకుళం కాళీ కృష్ణ నియామకం పట్ల దేవరపల్లి ఆర్యవైశ్య నేతలు అభినందించారు.

'ధాన్యం కుచ్చిళ్ళు' అందజేత

విశాలాంధ్ర - తాళ్లరేవు : కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం పి మల్లవరం పంచాయతీ తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ధూళిపూడి వెంకటరమణ (బాబి) కోరంగి గ్రామంలో జరిగిన ఓయస్టిసి నష్ట పరిహారం పంపిణీ కార్యక్రమంకు విచ్చేసిన వ్యవసాయ, మార్కెటింగ్ శాఖా మరియు మత్స్యశాఖ మంత్రి కె అచ్చెంనాయుడు, కార్మిక శాఖ మంత్రి వి సుభాష్‌లకు గోవు ఆధారిత ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ధాన్యం కుచ్చిళ్ళు అందించా రు. అమలాపురం ఎంపీ గంటి హరీష్, ముమ్మిడివరం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు, రాష్ట్ర శెట్టి బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ టేకుమూడి లక్ష్మణరావు, సూర్యనారాయణ, నిమ్మకాయల సత్యనారాయణ మూర్తి, దున్నా సుబ్రహ్మణ్యం, చిరంజీవి, నాగార్జున, పాపారావు, మహేంద్ర పాల్గొన్నారు.

గేమ్‌ఛేజర్ ఈవెంట్‌కు భారీ పోలీసు బందోబస్తు

విశాలాంధ్ర - కడియం : కడియం మండలం, వేమగిరి గ్రామంలో, హైవే రోడ్డు ప్రక్కన శనివారం జరుగబోయే గేమ్ చేంజర్ మూవీ ప్రి రిలీజ్ ఈవెంట్ కు పూర్తిస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ తెలిపారు. బందోబస్తు డ్యూటీ నిమిత్తం పోలీసు అధికారులు అందరూ హాజరయ్యారని, ఆఫీసర్స్ అందరికి రేపు బందోబస్త్ నందు నిర్వహించు విధులు గురించి శిక్షణను ఇచ్చినట్టు తెలిపారు.

తృటిలో తప్పిన ప్రాణాపాయం

విశాలాంధ్ర - ఆలమూరు : మండలంలోని జొన్నాడ సెంటర్ వద్ద 216 (ఏ) నెంబర్ గల జాతీయ రహదారిపై ఫ్లై ఓవర్ పనులు జరుగుతున్న ప్రాంతంలో శుక్రవారం ఒక కుటుంబానికి ప్రాణాపాయం తప్పింది. రావులపాలెం వైపు నుంచి రాజమండ్రి వైపు వెళ్తున్న ఒక చిన్న కారు ఇసుక ట్రాక్టరును తప్పించబోయి బోల్తా కొట్టింది. స్థానికులు స్పందించి కారులో చిక్కుకున్న రాజోలు గ్రామానికి చెందిన ఎం దేవరాజ్ కుటుంబ సభ్యులును సురక్షితంగా బయటకు తీశారు. వారిలో నలుగురు చిన్నారులు కూడా ఉన్నారు. స్వల్ప గాయాలతో కుటుంబం బయట పడింది. ఇది ఇలా ఉండగా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఫ్లైఓవర్ పనులు పూర్తి చేయకపోవడంతో అటుగా ప్రయాణించే ప్రయాణికులు దుమ్ము, దూళితోనూ అలాగే బస్ స్టాప్‌లు లేక మహిళలు, వృద్ధులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి సమయంలో హైవే నుండి సర్వీస్ రోడ్లోకి చేరుకునే మార్గంలో రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చెయ్యలేని కారణంగా డ్రైవర్లకు అవగాహన లేకపోవడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ఫ్లై ఓవర్ పనులు తక్షణమే పూర్తి చేయాలని పలువురు ప్రయాణికులు కోరుచున్నారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి నాగమణి

విశాలాంధ్ర - కడియం : మహిళా ఉపాధ్యాయులలో మణి లాంటి వారు నాగమణి అని కడియం ఎంఈఓ ఎంఎస్ మణికుమార్ అన్నారు. శుక్రవారం సావిత్రి భాయి పూలె జన్మదినోత్సవాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, వేమగిరి తోట1 నందు నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలలో ప్రతిభా వంతంగా విద్యార్థులకు సేవలందిస్తున్న ఉపాధ్యాయిని యాతం నాగమణి ని మండల విద్యాధికారులు మణికుమార్, వై నాగేశ్వరరావు, సర్వశిక్ష అసిస్టెంట్ ఇంజినీర్ వీరభద్రరావు, పాఠశాల హెడ్ మాస్టర్ కె జయరాజు లు ఘనంగా సత్కరించారు. నాగమణి సేవలు నిరంతరం స్మరణీయమని ఏఈ వీరభద్రరావు కొనియాడారు. ఉపాధ్యాయులు సతీష్ బాబు, అంగన్వాడీ టీచర్ కుమారి, పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ డి సాయికృష్ణ తదితరులు నాగమణి ని అభినందించారు.

అగ్నికి ఆహుతైన తాటాకు ఇల్లు

విశాలాంధ్ర - రాజానగరం : మండలంలోని చక్రద్వారబంధం గ్రామంలో శుక్రవారం జరిగిన అగ్ని ప్రమాదంలో తాటాకు ఇల్లు అగ్నికిఆహుతైయింది. ఈ ప్రమాదానికి సంబంధించి వివరాలు ఈ విధంగా ఉన్నాయి.చక్రద్వారబంధం గ్రామానికి చెందిన కోనే వీరబాబు తాటాకు ఇంటి నుండి శుక్రవారం మధ్యాహ్నం పొగలు వ్యాపించి ఒక్కసారిగా చూస్తుండగా మంటలు అలుముకొని ఇల్లు అంత అంటుకుని పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో దాచుకున్న రు.2,10,0000, బంగారు ఆభరణాలు, దస్తావేజులు, విద్యార్హత పత్రాలు, జీవిత బీమా సంస్థ(ఎల్ఐసి) బాండ్, గృహోపకరణాల వస్తువులు,నిత్యావసర వస్తువులు,బట్టలు సర్వం కాలిపోయ్యాయి. షార్ట్ సర్క్యూట్ కారణం గా మంటలు వ్యాపించి ఉండవచ్చని బాధితుడు కోనే వీరబాబు వాపోయాడు. విషయం తెలుసుకున్న జనసేన పార్టీ నా సన నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకట లక్ష్మీ సంఘటన స్థలానికి చేరుకుని జరిగిన ప్రమాదాన్ని పరిశీలించారు. అనంతరం అగ్నిప్రమాదానికి సంబంధించి విఆర్వోకి బాధిత కుటుంబ సభ్యులు వినతి పత్రం అందజేశారు.

బండారుకు మద్దతుగా నిరుద్యోగ గ్రాడ్యుయేట్లు ప్రచారం

విశాలాంధ్ర - రామచంద్రపురం : తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్ఎల్‌సి ఇండిపెండెంట్ అభ్యర్థి బండారు రామమోహన్ రావుకు మద్దతుగా నిరుద్యోగ గ్రాడ్యుయేట్లు ముమ్మర ప్రచారం చేస్తున్నారు. తమ ప్రచారంలో భాగంగా శుక్రవారం రామచంద్రపురం, అనపర్తి నియోజకవర్గాల్లోని ఆయా మండలాల్లో పాఠశాలలు, కళాశాలలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, బార్ కౌన్సిల్, ఐఎంఎ కార్యాలయాలను సందర్శించి గ్రాడ్యుయేట్లను ఓటు కొరకు అభ్యర్థించారు. మొదటి ప్రాధాన్యత ఓటు బండారు రామమోహన్ రావుకు వేసి గెలిపించవలిసిందిగా కోరారు. ఉపాధ్యాయ బృందం నేత మోపూరి బాబూరావు ఆధ్వర్యంలో నిరుద్యోగ గ్రాడ్యుయేట్లు బృందం విల్ల శ్రీరామ్, బండారు సంతోష్, బోణం మనోజ్, అబ్బిరెడ్డి సంతోష్, ఎమ్ సాయిపవన్, రవణం గోవింద్, వీళ్ళ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా సావిత్రీబాయి పూలే జయంతి

విశాలాంధ్ర - రాజోలు : మహిళల అభ్యుదయం కోసం అహర్నిశలు శ్రమించి, వారి విద్యాభివృద్ధికి కృషి చేసిన సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురంలోని వివేకానంద ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ మహిళా ఉపాధ్యాయులను పాఠశాల విద్యార్థులు దుశ్శాలువాతో సత్కరించారు. సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకుని నేటి యువతీ యువకులు చదువులో ముందడుగు వేయాలని మహిళా ఉపాధ్యాయులు కోరారు.

పెరవలిలో...

విశాలాంధ్ర-పెరవలి: పెరవలి మండలం కానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే జన్మదినం పురస్కరించుకొని పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయురాల్లకు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. కానూరు గ్రామ సర్పంచ్ భావన మధు పూర్ణ చంద్ హాజరై సావిత్రి భాయి పూలె అభ్యున్నతి గురించి తెలియజేసారు.

నిడదవోలులో....

విశాలాంధ్ర- నిడదవోలు : చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుక స్థానిక డాక్టర్ బి అంబేద్కర్ మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ నందు కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ నక్క వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన ఈ వేడుకలో కమిటీ అధ్యక్షులు భయ్యే వెంకటరావు పాల్గొని సావిత్రిబాయి పూలే సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ శిలా విగ్రహానికి, సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉత్తమ సేవలందించిన ఎల్ ఎల్ ఆర్ హై స్కూల్ హెడ్మాస్టర్ కె.కృష్ణకుమారి, ,ఉపాధ్యాయునీ గా సేవలందిస్తున్న ఉసురుమర్తి హేమలత, లెక్చరర్ సేవలందిస్తున్న చీలి మేఘన లను సావిత్రిబాయి పూలే సేవా పుర ష్కర్ అవార్డులతో ఘనంగా సత్కరించారు. అనంతరం సుమారు వందమంది పేదలకు దుప్పట్లను,చీరలను పంపిణీ చేసి భోజనాలను వితరణ చేశారు.

అమలాపురంలో....

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం కొంకాపల్లి జెఎన్ మున్సిపల్ హైస్కూల్లో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెఎన్ మున్సిపల్ హైస్కూల్లో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయురాలు అందరిని ఘనంగా సత్కరించడం జరిగింది. పాఠశాల హెచ్ఎం కె ఘన సత్యనారాయణ, ఉపాధ్యాయులు బిఎన్ వెంకటేశ్వరరావు, కే సుబ్రహ్మణ్యేశ్వర రావు, డి నాగేంద్ర రాజు, పీహెచ్ వర్మ, పివిఎల్ఎన్ శ్రీరామ్, ఎం శ్రీనివాసరావు, సిహెచ్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రాజోలులో....

విశాలాంధ్ర - రాజోలు : నేటి తరం యువత సావిత్రి బాయ్‌ని ఆదర్శంగా తీసుకోవాలని రాజోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి సాయిబాబు అన్నారు. శుక్రవారం కళాశాల మహిళా సాధికారిత విభాగాధిపతి పి. శైలజ నేతృత్వంలో సావిత్రి బాయ్ పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. సావిత్రి బాయ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళా అధ్యాపకులను సత్కరించారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పద్మనాభం, పీఆర్ఓ నల్లి రాజు, అధ్యాపకులు సరిత, ఆశ్విని, బోస్, శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

ఏలూరులో...

విశాలాంధ్ర-ఏలూరు: మహిళా హక్కుల ప్రధాయిని సావిత్రిబాయి పూలే అని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు నగర అధ్యక్షురాలు కొండేటి బేబి పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు నగర సమితి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి కార్యక్రమం 27వ డివిజన్ కుమ్మరి రేవు శాఖ నందు కొల్లూరి సుధారాణి అధ్యక్షతన జరిగినది.

ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి కొల్లూరు సుధారాణి కొండేటి బేబి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి గొర్లి స్వాతి ఏలూరు నగర సమితి సభ్యురాళ్ళు ఉప్పులూరి లక్ష్మి,భవాని, టి.బుజ్జి,బి. జ్ఞానేశ్వరి, నాగమణి,పి లక్ష్మి,హసీనా బేగం పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

విశాలాంధ్ర - రాజానగరం : మండలంలోని గైట్ ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మంగం భరత్ చంద్ర(20) అనే యువకుడు అక్కడిక్కడే మృతి చెందగా అతని స్నేహితుడైన గొల్లపల్లి నాగేంద్ర గాయాలు పాలయ్యారు. రాజానగరం పోలీస్ స్టేషన్ పరిధిలోని తొర్రేడు గ్రామానికి చెందిన మృతుడు మంగం భరత్, గొల్లపల్లి నాగేంద్ర సంబందించిన బందువులు కాకినాడ హాస్పటల్ నందు ఉండడంతో వారిని చూసేందుకు ఈ నెల 2వ తేదీన తొర్రేడు నుండి కాకినాడ కి ద్విచక్ర వాహనంపై వెళ్లి అదేరోజు హాస్పటల్ వద్ద ఉండిపోయారన్నారు. దీంతో శుక్రవారం ఉదయం కాకినాడ నుండి ఇంటికి వెళ్లేందుకు అదే ద్విచక్రం పై బయలుదేరారు. మార్గ మద్యంలో గైట్ ఇంజనీరింగ్ కళాశాల వద్దకు వచ్చేసరికి ముందు వెళ్తున్న లారీని అదిగమించబోయాడన్నారు. ఈ నేపథ్యంలో బైక్ హాండెల్ లారికి తగలడంతో అదే లారి క్రింద పడిపోవడంతో రహదారిపై ఇద్దరు క్రింద పడిపోయారు. దీంతో వెనక నుండి వస్తున్న మరో లారీ భరత్ చంద్రను ఢీ కొనడంతో తలకు తీవ్రగాయాలై అక్కడిక్కడే మృతి చెందాడు. గాయాలు పాలైన నాగేంద్రను 108లో చికిత్స కోసం రాజమహేంద్రరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న రాజానగరం ఎస్ఐ కె.వెంకట నాగార్జున సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. పంచనామా అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం తర లించి కేసు నమోదు చేశారు. కాగా వారు ఇద్దరు పెయింటర్ పనులు చేస్తున్నారని తెలిపారు.

నేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభం

విశాలాంధ్ర - ఏలేశ్వరం : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కేఎస్ఎస్ రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యార్థులకు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, ఈ డొక్కా సీతమ్మ మధ్యాహ్న పథకాన్ని ప్రతిపాడు నియోజకవర్గ శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభరాజా ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.

అవంతి ఫ్యాక్టరీలో మృతి చెందిన మహిళకు నష్టపరిహారం

విశాలాంధ్ర - ఏలేశ్వరం : మండలంలోని యర్రవరం గ్రామానికి చెందిన అవంతి ఫ్రోజెన్ ఫుడ్స్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ప్రత్తిపాడు మండలం ఏలూరు గ్రామానికి చెందిన జామి మహాలక్ష్మి అనే మహిళ మృతి చెందింది. మహాలక్ష్మి పని చేస్తున్న సమయంలో కంపెనీలో కింద పడిపోవడంతో తలకి బలమైన గాయమైందని కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యంతోనే ఆమె మృతి చెందిందని బంధువులు, పనిచేసే తోటి కార్మికులు కంపెనీ వద్ద మహాలక్ష్మి మృతదేహంతో నిరసనకు దిగారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు, తోటి కార్మికులు మృతదేహంతో కంపెనీ వద్ద నిరసన దిగారు. దాదాపు 10 గంటలుగా కొనసాగిన నిరసన అనంతరం ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కంపెనీ యాజమాన్యం, కుటుంబ సభ్యులను కూర్చోబెట్టి సమస్యను పరిష్కరించారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత యాజమాన్యంగా మీపై ఉందని ఎమ్మెల్యే సత్య ప్రభ గట్టిగా చెప్పడంతో కంపెనీ యాజమాన్యం దిగి వచ్చింది. ఎమ్మెల్యే సత్యప్రభ కృషితో బాధిత కుటుంబానికి 13 లక్షల రూపాయల నష్టపరిహారం, మృతురాలి భర్తకి కంపెనీలో ఉద్యోగం, పిల్లలకు పిల్లల చదువుకు నెలకి 6000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడానికి కంపెనీ యాజమాన్యం అంగీకరించిందని ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి మీడియాకు తెలిపారు.

జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులకు నష్ట పరిహారం

విశాలాంధ్ర - కాకినాడ : మత్స్యవృత్తి చేస్తూ జీవనోపాధి కోల్పోయిన వారికి ఓఎన్జీసి ద్వారా నష్టపోయిన రైతులకు శుక్రవారం 23,450 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.63,250 చొప్పున మొత్తం 148 కోట్ల 37 లక్షల 18,500 రూపాయల నష్ట పరిహారం చెల్లించడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయం, సహకార, మార్కెటింగ్, పసు సమర్థత, మత్స్యశాఖ మంత్రి వర్యులు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇన్ఛార్జి మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు తెలిపారు. శుక్రవారం తాళ్లరేవు మండలం కోరంగి గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాకినాడ జిల్లాలోని మత్స్యకారులకు ఓఎన్జిసి పైప్ లైన్ వల్ల నష్టపోయిన వారికి నష్టపరిహారం ఓఎన్జీసి సంస్థ నుండి చెల్లించడం జరిగిందని ఆయన తెలిపారు. మత్స్యకారులను అన్ని విధాల ఆదుకునేందుకు ఈ ప్రభుత్వం ముందుంటుందని ఆయన తెలిపారు. మన రాష్ట్రంలో సుమారు 950 కిలోమీటర్ల కోస్టల్ ప్రాంతం ఉందని ఆ ప్రాంతంలో అనువైనచోట్ల ఆర్బర్లు, జెట్టీలు, ల్యాండింగ్ సెంటర్ల ను ఏర్పాటు చేసి మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఇచ్చే సహాయాన్ని పదివేల రూపాయల నుండి 20 వేల రూపాయలకు పెంచడం జరిగిందని అది ఏప్రిల్ ఒకటో తేదీన అర్హుల ఖాతాల్లోకి 20 వేల రూపాయలు చొప్పిన జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో దించిందని 12 న్నారలక్షల కోట్లు అప్పుచేసి రెండున్నర లక్షల కోట్లు డిబిటి ద్వారా ప్రజలకు వేయడం జరిగిందని మిగిలిన 10 లక్షల కోట్ల రూపాయలు ఎక్కడికి పోయాయని ఆయన అన్నారు. గత ఐదు సంవత్సరాల్లో ఎక్కడ అభివృద్ధి జరగలేదని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో కూటమి ప్రభుత్వం అన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలను అమలు చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రూపాయల ఉన్న వృద్ధాప్య పెన్షన్ రూ.4,000 పెంచడం జరిగిందని, కొంతమంది అర్హులైన పెన్షన్ దారులకు రావడం లేదని అంటున్నారని వారందరికీ మూడు నెల్లో పెన్షన్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వానికి కులం లేదు, మతం లేదు, అర్హత ఉన్న అందరికీ కూడా అన్ని పథకాలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. పాఠశాలలు తెరిచే నాటికి ప్రతి పిల్లవాడికి తల్లికి వందనం కింద పదిహేను వేల రూపాయలు వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్, పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన రాజప్ప, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, అమ లాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, మండపేట శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్, శాసనమండలి మాజీ ఉపాధ్యక్షులు రెడ్డి సుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్సీ చిక్కాల రామ చంద్రరావు, మత్స్యశాఖ కమిషనర్ టి డోలా శంకర్‌లుపాల్గొన్నారు.

అంతర్జాతీయ త్రోబాల్ ఛాంపియన్‌షిప్‌లో ఆదిత్య విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీకు చెందిన బి ఎంపిఎ (ప్రథమ సంవత్సరం) విద్యార్థి, బి మౌనేష్, సీనియర్ ఇంటర్నేషనల్ త్రోబాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొని తన జట్టు రన్నర్-అప్ స్థానం సాధించడంలో విశేష కృషి చేసినట్లు ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం శ్రీనివాస రెడ్డి తెలిపారు. కేవలం విద్యార్థి వ్యక్తిగత విజయం మాత్రమే కాకుండా ఆదిత్య సంస్థ క్రీడా పతాకాన్ని అంతర్జాతీయ స్థాయిలో ఎగురవేసిన మౌనేష్‌ను ప్రో ఛాన్సలర్ డాక్టర్ నల్లిమిల్లి సతీష్ రెడ్డి, వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎంబి శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ రామశ్రీ ఎస్, బిఎంపిఎ విభాగాధిపతి డాక్టర్ ఎం వంశీ కృష్ణ, మరియు కళాశాల సిబ్బంది అభినందించారు.

ఆదిత్య యూనివర్సిటీలో సినీప్రముఖుల సందడి

విశాలాంధ్ర - గండేపల్లి : కాకినాడ సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీని తెలుగు సినీ ప్రముఖులు సందర్శించారు. ఇంద్ర, సమరసింహారెడ్డి వంటి ఎన్నో విజయవంతమైన చిత్రాలను దర్శకత్వం వహించిన ప్రముఖ దర్శకులు బి గోపాల్, మెగాస్టార్ చిరంజీవితో 25 చిత్రాలకు పైగా విజయవంతమైన చిత్రాలను తీయడమే కాకుండా ఎన్నో చిత్రాలకు దర్శకత్వం వహించిన ఎ కోదండ రామిరెడ్డి, సినీ ఛాయాగ్రాహకుడు రచయిత, దర్శకుడు, నిర్మాత డా కెవెల్ నారాయణతో కలిసి దుర్గా ఆర్ట్స్ అనే సినీ నిర్మాణ సంస్థ ద్వారా సినిమాలు నిర్మిస్తున్నారు. తెలుగులోనే కాక కొన్ని బాలీవుడ్ సినిమాల్లో కూడా పనిచేసిన ఎస్ గోపాల్ రెడ్డి, ప్రముఖ సంగీత దర్శకులు కోటి తదితరులు ఆదిత్య యూనివర్సిటీ సందర్శించారు. వీరికి ఆదిత్య అధినేత యూనివర్సిటీ ఛాన్సలర్ డా నల్లమిల్లి శేషారెడ్డి, ప్రో ఛాన్సలర్ డా నల్లమిల్లి సతీష్ రెడ్డి, సాదర స్వాగతం పలికారు. ప్రాంగణంలో గల ఆధ్యాత్మిక ప్రాంతం సరస్వతి నిలయంలో వేదపండితుల వేదాశీస్సులతో అతిథులను ఆదిత్య యాజమాన్యం ఘనంగా సన్మానించారు.

సామాజిక ఉద్యమనేత సావిత్రీబాయిపూలే

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: కట్టుబాట్లు, సంస్కృతీ సంప్రదాయాల పేరుతో మూఢత్వంతో స్త్రీల అణచివేతకు వ్యతిరేకంగా ఉద్యమించిన గొప్ప సామాజిక ఉద్యమనేత సావిత్రీబాయి పూలే అని ఏపీ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్ప కుమారి అన్నారు. సామాజిక సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే 194వ జయంతి శుక్రవారం తాడేపల్లిగూడెం వైభవ్ హాస్పిటల్ దగ్గర బాలాజీ టెంట్ హౌస్ వద్ద మహిళా సమాఖ్య ,సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడుతూ మహిళలను చైతన్యవంతులను చేయడంలో భాగంగా 1836-48ప్రాంతం లోనే తన భర్త జ్యోతిరావుపూలేతో కలసి సత్యశోధన సమాజ్ నెలకొల్పి మహిళా పాఠశాలలు ప్రారంభించి అన్ని కులాల మహిళలకు చదువు నేర్పించారన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే కుల వివక్ష,మహిళల అణచివేతకు వ్యతిరేకంగా ఎదురొడ్డి పోరాడారన్నారు. బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ఉద్యమించారని తెలిపారు. వితంతువులకు రక్షణగా నిలిచారన్నారు. స్త్రీ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలకు ఎనలేని కృషి చేసిన గొప్ప సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే అని, ఆమె ఆశయసాధనకు కృషి చేయాలన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.సీతారాంప్రసాద్, సీపీఐ పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు, మహిళా నాయకులు వద్దాది మేరీ, చింతకాయల పద్మ, సీహెచ్.రాణి, డి.స్వర్ణకుమారి, ఇ.మాధురి, సీహెచ్.శైలజ, వై.విజయ, సరోజిని తదితరులు సావిత్రిబాయి పూలేకు నివాళు లర్పించారు.

ఓషన్ క్వీన్ గోలి శ్యామల ఘనస్వాగతం

విశాలాంధ్ర - కాకినాడ : సముద్రాలలో ఎన్నో సాహస యాత్రలను చేసిన ఓషన్ క్వీన్ గోలి శ్యామల విశాఖ నుండి కాకినాడ వరకు 150 కిలోమీటర్ల మేర సముద్రంలో స్విమ్మింగ్ ఎక్స్‌పెడిషన్ చేసారు. ఈనెల 29వ తేదీన ప్రారంభమైన సాహస యాత్ర ఆరు రోజుల పాటు సాగింది. ఐదు పదుల వయస్సులో స్విమ్మింగ్ మీద ఉన్న మక్కువతో ఆమె సముద్రంలో స్విమ్మింగ్ చేసి..మహిళలు అన్ని రంగాల్లో ముందుంటారని తెలియజేసేందుకు ఈ సాహస యాత్రను చేపట్టారు. కాకినాడకు చేరుకున్న శ్యామలకు కాకినాడ సీపోర్ట్స్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. శ్యామలకు స్వాగతం పలికిన వారిలో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ నగరపాలకసంస్థ కమీషనర్ భావన, సీ పోర్ట్సు సిఇఓ మెర్ల మురళీధర్, కాకినాడ జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సెక్రటరీలు పెద్దిరెడ్డి సతీష్, ఇరుసుమల్ల రాజు, ముఖ్య సలహాదారుడు వెంకట శివరామకృష్ణలు ఉన్నారు.

తెలంగాణ ఫారెస్ట్ అకాడమీ బృందం శ్రీ సత్య దేవ నర్సరీ సందర్శన

విశాలాంధ్ర - కడియం : దేశ విదేశీ ఉద్యాన వన సంపద ఒకేచోట నిక్షిప్తమైన ఏకైక ప్రదేశం కడియం ప్రాంతమని తెలంగాణ ఫారెస్ట్ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ సాగర్ అన్నారు. కడియం మండలం కడియపు లంక శ్రీ సత్యదేవ నర్సరీని శుక్రవారం తెలంగాణ ఫారెస్ట్ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ సాగర్, రాజమండ్రి ఫారెస్ట్ హెడ్ ఆనంద్ రావు మరియు వారి బృందం 40 మంది ఫారెస్ట్ సెషన్ ఆఫీసర్లు సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యాన వన శిక్షకులకు తెలంగాణ రాష్ట్రంలోని అడవులను అభివృద్ధి చేయడంకోసం ఈ ప్రదేశాలు ఎంతో మేలు చేస్తాయన్నారు. మొక్కల వివరాలను శ్రీ సత్య దేవ నర్సరీ అధినేత పుల్లా సత్యనారాయణ (చంటియ్య) కుమా రుడు, మేనేజింగ్ డైరెక్టర్ పుల్లా పెద్ద సత్య నారాయణని అడిగి తెలుసుకున్నారు. యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ముగ్గుల పోటీలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - రాజానగరం : మండలంలోని దివాన్ చెరువు గ్రామంలోని తమ స్కూల్ ప్రగణంలో ఈ నెల 8వ తేదీన జరగనున్న ముగ్గుల పోటీల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని వినయ్ విద్య విహార్ స్కూల్ చైర్మన్ డాక్టర్ సుంకర వెంకటేశ్వరరావు అన్నారు. ఇందుకు సంబంధించి శుక్రవారం విశాలాంధ్రతో చరవాణిలో ఆయన మాట్లాడుతూ సంక్రాంతి ఉత్సవాలును పురస్కరించు కొని మండలం లోని దివాన్ చెరువు గ్రామంలోని వినయ్ విద్య విహార్ స్కూల్ ప్రాంగణం నందు 8వ తేది బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు పోటీలు ప్రారంభిస్తామన్నారు. వివరాలు ఈ నంబరుకి ఫోన్ చేసి 9491563344 నమోదు చేసుకో వాలని తెలిపారు.

వైజ్ఞానిక ప్రదర్శనలో సిద్ధార్థ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - ఆలమూరు : విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల స్థాయిలో నిర్వహించిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో శ్రీసిద్ధార్థ స్కూలు విద్యార్థులు ప్రతిభ కనబరిచారని మండల కేంద్రంలో స్కూల్ అధినేత కె ముల్లారావు శుక్రవారం విలేకర్లకు తెలిపారు. స్థానిక శ్రీ బొబ్బ జయశ్రీ జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో స్థానికంగా ఉన్న 30 ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలు పాల్గొన్నాయని తెలిపారు. వాటిలో మా సిద్ధార్థ విద్యార్థులైన పి శ్రీకేష్, ఎస్ ఆశిష్‌లు 7 తరగతి విద్య నభ్యసిస్తున్నారు. అలాగే వైజ్ఞానిక ప్రదర్శనలో ఆటోమేటిక్ స్ట్రీట్ లైట్ ప్రదర్శనకు మండల స్థాయిలో ప్రథమ బహుమతి లభించిందన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాషా చేతుల మీదుగా ప్రశంసా పత్రం, షీల్డ్ అందుకున్నారు. ప్రిన్సిపాల్స్, ఏ ఇందిరా నిర్మల, ఆర్ గుణశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దేహదారుఢ్య పరీక్షలు

విశాలాంధ్ర - కాకినాడ : 4వ రోజు మహిళా కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షకు హాజరైన 295 మంది మహిళా అభ్యర్థినిలు. తదుపరి పరీక్షకు అర్హత సాధించిన 180 మంది అభ్యర్థినిలు. పోలీసు నియామక పక్రియలో భాగంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు, శుక్రవారం కాకినాడ జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ దేహదారుఢ్య సామర్థ్య పరీక్షలను కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మరియు మహిళా పోలీస్ అధికారులు పర్యవేక్షించారు.